తెలంగాణ

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | శనివారం-31- మే - 2025 | సంపుటి : 3 | సంచిక : 5 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# అర్హులకే సంక్షేమం అనర్హులపై కఠిన చర్యలు

- సమగ్ర ప్రగతికి శాఖల మధ్య సమన్వయం
- గ్రామీణ, పట్టణ అభివృద్ధి సమానంగా
- అధికారుల బాధ్యతలపై స్పష్టత
- వరి సాగులో నీటి వినియోగ సమస్యలు
- ఆయిల్‌పాం సాగు లాభదాయకత
- ఆయిల్‌పాం రైతులకు ప్రోత్సాహక చర్యలు
- ఏఈవీఓల ఖాళీల వివరాలు
- కలెక్టర్లకు నియామక అధికారం బదలింపు
- వేడుకలకు రంగం సిద్ధం చేయాల్సిన కర్తవ్యం
- అన్ని శాఖల సమన్వయంతో ఘనత
- అవినీతి నివారణకు పటిష్ఠ వ్యవస్థ
- ప్రజలతో నేరుగా పాలన
- రేషన్ విధానం లో పారదర్శకత
- ప్రాజెక్టుల పనుల్లో వేగవంతం

2లో..




# తెలంగాణలో క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధం



- ఢిల్లీ లో సీఎం రేవంత్ రెడ్డి కీలక చర్చలు
- సమర్థవంతమైన పాలన, పార్టీలో సమతూకం లక్ష్యం
- కొత్త మంత్రుల ఎంపికలో కీలక అంశాలు
- సామాజిక, ప్రాంతీయ సమీకరణాల పరిగణన
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్ అవకాశం
- మంత్రుల ఖాళీలపై ఉత్కంఠ
- ప్రాతినిధ్యం లేని జిల్లాల డిమాండ్లు
- కొత్త రాజకీయ సమీకరణాలకు దారితీయనున్న విస్తరణ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎదురుచూస్తున్న క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త మంత్రుల జాబితాను ఖరారు చేసేందుకు ఢిల్లీ వెళ్లారు. అక్కడ ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు రాహుల్ గాంధీతో కీలక చర్చలు జరపనున్నారు. ఈ విస్తరణ ద్వారా పాలనా వ్యవహారాల్లో మరింత సమర్థతను తీసుకురావాలని, అలాగే పార్టీలో సమతూకాన్ని సాధించాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**కొత్త మంత్రుల ఎంపికలో కీలక అంశాలు..**

కొత్త మంత్రుల ఎంపికలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోనున్నారు.

మిగతా 2లో..



# 'ఈటెల బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారు'

- బీఆర్ఎస్-బీజేపీ ఒప్పందాన్ని కవిత బయటపెట్టారు: మహేష్ గౌడ్
- బండి సంజయ్ తొలగింపుకు కేసీఆర్-కిషన్ రెడ్డి కుట్ర
- బీజేపీ నేతలు పొందిన ప్యాకేజీలను బహిర్గతం చేయాలి
- బీఆర్ఎస్‌కే పని చేస్తున్న ఈటెలపై ఆరోపణలు
- హరీష్ రావుతో ఈటెల సమావేశం పైన ఆరోపణలు
- ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రానికి మహేష్ గౌడ్ ప్రశ్నలు
- ట్రంప్ జోక్యం వల్లే యుద్ధం ఆపారా?

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్, బీజేపీ ఒప్పందాన్ని ఎమ్మెల్సీ కవిత బహిర్గతం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. కేసీఆర్, కిషన్ రెడ్డిల లోపాయకారి ఒప్పందంతోనే బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించారంటూ విమర్శలు గుప్పించారు మహేష్ గౌడ్. ముందుగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ అధినాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో..

# మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

- పహల్గాం దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్
- బీహార్ వేదికగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మోదీ
- మెరుపు వేగంలో దాడులతో ఉగ్రస్థావరాల ధ్వంసం
- ప్రపంచానికి ఆపరేషన్ సిందూర్ శక్తి ప్రదర్శన
- మావోయిస్టులకు కగార్‌తో ముగింపు సంకేతం
- ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదులకు మోదీ హెచ్చరిక
- బాధిత కుటుంబాలకు మద్దతుగా దేశం
- ప్రపంచ దేశాలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని

2లో..



# అపార్ట్‌మెంట్ కిటికీ నుంచి 500 నోట్ల వర్షం..

- ఆదాయానికి మించిన ఆస్తులతో ఇంజినీర్ బస్టింగ్
- విజిలెన్స్ దాడులకు ముందు నోట్ల కట్టల తొలగింపు
- కిటికీ నుంచి బయటపడిన కరెన్సీ – ప్రజలు అవాక్కు
- సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిన వీడియోలు
- ఏకకాలంలో ఏడు ప్రాంతాల్లో సోదాలు
- రెండు కోట్లకు పైగా నగదు స్వాధీనం

2లో..







# కవిత ఎపిసోడ్‌పై కిషన్ రెడ్డి స్పందన

- "ఇది కుటుంబ సమస్య" అంటూ బీజేపీ స్పష్టత
- బీఆర్ఎస్-బీజేపీ విలీనంపై ఆరోపణలకు కౌంటర్
- కేసీఆర్ ఆధారాలు బయటపెట్టాలన్న కేంద్ర మంత్రి
- బీజేపీ నేతలకు స్పందించవద్దని ఆదేశాలు
- ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం దాడి వివరాలు
- రాహుల్ గాంధీపై కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు
- దేశ రక్షణ అంశాల్లో నిరుత్సాహకర వ్యాఖ్యలపై ఆగ్రహం
- రాహుల్, రేవంత్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్


హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతుందంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇది డాడీ, డాటర్ సమస్య.. సిస్టర్, బ్రదర్ సమస్య.. ఇది ఒక కుటుంబ సమస్య అని విమర్శించారు.

మిగతా 2లో..

# చైనా త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సమానమైన ఇంజినీరింగ్ అద్భుతం కాళేశ్వరం: కేటీఆర్

- దృఢ నాయకత్వమే అభివృద్ధికి బీజం: కేటీఆర్
- తెలంగాణ విజయాలు దేశానికే ఆదర్శం
- అభివృద్ధి–సంక్షేమం మధ్య సమతుల్యత
- ప్రజల భాగస్వామ్యంతో పాలన
- నిర్ణయాధికారం వికేంద్రీకరణలో భారాస ప్రయోగం
- కాళేశ్వరం ప్రాజెక్టు: ఇంజనీరింగ్ అద్భుతం
- మిషన్ భగీరథతో కోటి ఇళ్లకు నీటి సరఫరా



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మర్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.

మిగతా 3లో..

# ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక: పొంగులేటి

- ఇంతవరకు 2.10 లక్షల లబ్ధిదారుల ఎంపిక
- జూలై 10లోగా మిగతా జాబితా సిద్ధం
- పైలట్ ప్రాజెక్టులో 42 వేల ఇళ్లకు మంజూరు
- ప్రతిపక్ష ఎమ్మెల్యేలకూ ఎంపికలో భాగస్వామ్యం
- చెంచులకోసం 9,200 ఇళ్ల మంజూరు
- నగరాల్లో నాలుగంతస్తుల భవనాల నిర్మాణం

2లో..




# రాహుల్ గాంధీని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై రఘునందన్ రావు పరిధి దాటి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో జగ్గారెడ్డి మాట్లాడారు.

మిగతా 3లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# అర్హులకే సంక్షేమం
# అనర్హులపై కఠిన చర్యలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




అందరి సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాను సర్వతోముఖాభివృద్ధి చేయాలన్నారు. నల్లగొండ జిల్లా వ్యవసాయం, రాజకీయాలకు ఎంతో ప్రాధాన్యం ఉందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తయితే గ్రావిటీ ద్వారా నీటిని తీసుకోవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారు లు వెంటనే కలెక్టర్లకు తెలపాలన్నారు.రాష్ట్రంలో అన్ని జిల్లా ల్లో ఏఈవోల కొరత ఉందన్నారు. నల్లగొండ జిల్లాకు అదనంగా ఏఈవోలు కావాలని మంత్రి వెంకట్‌రెడ్డి చేసిన విజ్ఞ ప్తి మేరకు ఏఈవోలను నియమించుకునే అధికారం కలెక్టర్ల కు ఇచ్చామని, వెంటనే అవసరమైనంత మంది ఏఈవోల ను నియమించుకుని అనుమతి కోసం ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకల ను ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో వరి పంట సా గును తగ్గించి ఆయిల్‌పాం సాగును ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 10వేల ఎకరాల్లో ఆయిల్‌పాం సాగవుతోందన్నారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాల మధ్యలో ఆయిల్‌పాం ఫ్యాక్టరీని ప్రారంభిస్తామన్నారు.

**పారదర్శక పాలన అందించాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

రెవెన్యూ, పోలీసశాఖల్లో అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా పేదలకు పారదర్శకమైన, అవినీతి రహిత పాలన అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో అధికారుల అలసత్వం, అవినీతి ఎక్కువగా ఉండేదని, కాం గ్రెస్ ప్రభుత్వంలో వాటన్నంటినీ విడనాడాలని హెచ్చరించారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.22 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. యాసంగిలో ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నా రు. గత ఏడాదితో పోలిస్తే 20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు చేశామన్నారు. రైతులు పండించిన సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మిల్లర్ల ద్వారా కస్టమ్ మిల్లింగ్ చేయించి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులోని ప్రతీ ఒక్కరికి ఆరు కిలోల చొప్పులన ఉచితంగా అందిస్తున్నామన్నారు. గతంలో రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందుల కు గురి చేశారని, ప్రస్తుతం అడిగిన ప్రతీ ఒక్కరి కి రేషన్‌కార్డు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నా రు. రాను న్న ఐదేళ్లలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. డెన్మార్క్ నుంచి ప్రపంచంలోనే అత్యంత అత్యాధునిక టెక్నాలజీ తీసుకువచ్చి హెలీకాప్టర్ ద్వారా సర్వే చేయించి త్వరలోనే పనులు ప్రారంబిస్తామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పిలాయిపల్లి, బునాదిగానికాల్వ, ధర్మారెడ్డిపల్లి ప్రాజెక్టుల కోసం రూ.500 కోట్లు, డిండి ప్రాజెక్టు కోసం రూ.1,500 కోట్లు మంజూరు చేశామని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఉదయ సముద్రం ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. త్వరలో నే ఆ పనులను కూడా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ఫేస్3 ద్వారా తుంగతుర్తి నియోజకవర్గానికి నీళ్లు తీసుకువస్తామన్నారు. నాగార్జునసాగర్ ఎత్తిపోతల, నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి అన్ని ప్రాజెక్టులకు ఆయకట్టు ప్రణాళికలను సిద్ధం చేసి నీటి విడుదల విషయాలను ముందే ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడిక పేరుకుపోయిందని, త్వరలో అన్ని ప్రాజెక్టుల్లోని పూడిక తీత పనులు ప్రారంభించి ప్రాజెక్టుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో మొదలు పెట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పూర్తి చేస్తామని, నిధులు అవసరమైతే ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలకు అర్హులను ఎంపిక చేయాలని ఆదేశించారు. పథకాల అమలులో ఎవరైనా అనర్హులు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సూర్యాపేటలో ఉన్న అటవీ భూములను రక్షించాలని అదే విధంగా అటవీ భూములు పచ్చదనంగా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఆర్అండ్‌బీ, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులపై ఉందని ఆర్అండ్‌బీ, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినా పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇస్తుండటంతో ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వేలాది మంది యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాసంగిలో 12లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో రహదారుల నిర్మాణాలకు ఇప్పటికే రూ.1,700కోట్లు మంజూరు చేశామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అగ్రభాగాన నిలిచిందన్నారు. గతంతో పోలిస్తే యాసంగిలో 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా రైతులు పండించారన్నారు.

# అపార్ట్‌మెంట్ కిటికీ నుంచి 500 నోట్ల వర్షం..

తెలంగాణ ముచ్చట్లు




ఒక ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించిన ఆస్తులు బయటపడ్డాయి. భారీ అవినీతి తిమింగలం విజిలెన్స్‌కు చిక్కింది. విజిలెన్స్ అధికారులు తన ఇంటికి వస్తున్నారన్న విషయం తెలుసుకుని సదరు అధికారి.. ఇంట్లోని నోట్ల కట్టలను కిటికీలోంచి బయట పడేశాడు. ఆ కరెన్సీ నోట్ల వర్షంతో స్థానికులు అవాక్కయ్యారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో బైకుంఠనాథ్ సారంగి చీఫ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు.. సోదాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం ఉదయం నుంచి ఒడిశాలోని అంగుల్, భువనేశ్వర్, పూరిలోని పిపిలి సహా మొత్తం ఏడు ప్రాంతాల్లోని సారంగి నివాసాలు, కుటుంబ సభ్యులు, సన్నిహితుల ఇళ్లలో అధికారులు ఏకకాలంలో దాడులు చేపట్టారు.

ఈ క్రమంలో విజిలెన్స్ అధికారులు తన ఫ్లాట్ వద్దకు రాగానే సారంగి ఇంట్లోని నోట్ల కట్టలను కిటికీలోంచి బయటకు పడేశాడు. కింద వెళ్తున్న వారు కిటికిలో నుంచి పడుతున్న నోట్లను చూసి ఖంగుతున్నారు. అనంతరం, నగదును అధికారులు రికవరీ చేశారు. ఈ సోదాల్లో భాగంగా రూ.రెండు కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో భాగంగా 26 మంది అధికారులు సోదాల్లో పాల్గొన్నారు. వారు నోట్ల కట్టలు లెక్క పెడుతోన్న ఫొటోలు, వీడియోలు వెలుగులోకి వచ్చాయి.

# ఇందిరమ్మ ఇళ్లకు 2.10లక్షల లబ్ధిదారులు ఎంపిక: పొంగులేటి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పటి వరకు 2.10లక్షల మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వచ్చే నెల 10లోగా మిగతా లబ్ధిదారుల జాబితా సిద్ధమవుతుందన్నారు. పైలట్ ప్రాజెక్టులో 42వేల ఇళ్లు మంజూరు చేయగా.. 24వేలు ప్రారంభమయ్యాయని, సుమారు వంద ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

"లబ్ధిదారుల జాబితాకు సంబంధించి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను 40 శాతం పేర్లు ఇవ్వమన్నాం. మిగతా 60శాతం ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేస్తాయి. కేటీఆర్ జాబితా ఇవ్వలేదు.. అధికారులనే ఎంపిక చేయమన్నారు. ఐటీడీఏ పరిధిలో చెంచులకు 9,200 ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్‌లోని 16 స్లమ్స్‌లో నాలుగంతస్తుల భవనాలు నిర్మిస్తాం. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోనూ ఇదే తరహాలో నిర్మిస్తాం"అని మంత్రి తెలిపారు.

# తెలంగాణలో
# క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)



సామాజిక సమీకరణాలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఉమ్మడి జిల్లాల వారీగా ప్రాతినిధ్యం వంటి అంశాలు ప్రాధాన్యతను సంతరించుకోనున్నాయి. అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా, అలాగే ప్రాంతీయ సమతుల్యతను పాటించేలా జాబితాను రూపొందించే అవకాశం ఉంది.

పార్టీ పెద్దలతో సీఎం రేవంత్ సమావేశం అనంతరం.. ఏ క్షణమైనా కొత్త మంత్రులను ఖరారు చేసే అవకాశం ఉంది. ఈసారి తెలంగాణ క్యాబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అలాగే ఎస్సీ మాల సామాజిక వర్గం నుంచి వివేక్ పేర్లు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. వీరిద్దరిని ఎన్నికల సమయంలోనే పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి గ్యారంటీ అనే హామీతో కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఈ నేపథ్యంలో, వారికి పదవులు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.


**ఖాళీలు, ప్రాంతీయ డిమాండ్లు**

ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలిపి మొత్తం 12 మంది మంత్రులు ఉన్నారు. క్యాబినెట్‌లో గరిష్టంగా 18 మందికి అవకాశం ఉంది. దీంతో మరో 6 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ విస్తరణలో ఆరు ఖాళీలను పూర్తిగా భర్తీ చేస్తారా, లేదా మరి కొన్నింటిని భవిష్యత్తు కోసం ఉంచుతారా అనేది వేచి చూడాలి.

మొత్తంగా, అనేక సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ అంశాలను పరిగణనలోకి తీసుకొని మంత్రివర్గాన్ని పునర్ వ్యవస్థీకరించనున్నారు. మరోవైపు.. ప్రస్తుత తెలంగాణ క్యా బి నె ట్ లో హైదరాబాద్, రం గా రె డ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు ఇప్పటివరకు ప్రాతినిధ్యం లభించలేదు. దీంతో ఈ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు తమకు అవకాశం ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లను అధిష్ఠానం ఎంతవరకు పరిగణనలోకి తీసుకుంటుందో చూడాలి. ఈ క్యాబినెట్ విస్తరణ తెలంగాణ రాజకీయాల్లో నూతన సమీకరణాలకు, ఆశలకు తెరలేపే అవకాశం ఉంది.

# మీకు ఇచ్చిన మాట
# నిలబెట్టుకున్నా..

న్యూఢిల్లీ (తెలంగాణ ముచ్చట్లు



పహల్గాం నిందితుల్ని మట్టిలో కలిపేస్తానని ఆరోజు మాట ఇచ్చా.. ఇచ్చిన మాట ప్రకారం ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదాల్ని హతమార్చాం' అని ప్రధాని మోదీ అన్నారు.

శుక్రవారం ప్రధాని మోదీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి బీహార్‌లో పర్యటించిన సమయంలో మీకు హామీ ఇచ్చా. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడింది. వాళ్ల వెనకున్నది ఎంతటి వారినైనా ఉపేక్షించబోనని. మీకు మాట ఇచ్చినట్లుగా ఆపరేషన్ సిందూర్‌తో పహల్గాం ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపాం. ఆ నాడు మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని బీహార్ గడ్డపై అడుగు పెట్టా.

ఆపరేషన్ సిందూర్‌లో మన దళాలు నిమిషాల వ్యవధిలో మెరుపు వేగంతో వారిని అణిచేశాయి. పాక్ ఉగ్రస్థావరాల్ని నేలమట్టం చేయడమే కాదు, నిమిషాల వ్యవధిలోనే పాక్ వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేశాయి. పాకిస్తాన్‌తోపాటు ప్రపంచ దేశాలు ఆపరేషన్ సిందూర్ పవర్‌ని చూశాయి. ఉగ్రవాదంపై మా పోరు ఆగదు. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల చరిత్ర ముగిసిపోతుంది. చాలా జిల్లాలు మావోయిస్టుల ప్రభావం నుంచి బయటపడ్డాయి. ఇది నయా భారత్. ఇదే భారత్‌కు కొత్త బలం అని పునరుద్ఘాటించారు.

ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేస్తాం.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత బీహార్‌లో ప్రధాని మోదీ "మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి మొత్తం ప్రపంచానికి చెబుతున్నా. ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్నవారిని మట్టిలో కలిపేస్తాం. వాళ్లు ఎక్కడ దాగి ఉన్నా సరే గుర్తించి, బంధించి, శిక్షిస్తాం. ప్రపంచం అంచుల దాకా వారిని వేటాడుతాం. కలలో కూడా ఊహించలేని విధంగా శిక్ష విధిస్తాం. ఉగ్రవాదులెవరూ తప్పించుకోలేరు. ముష్కర మూకలను చట్టం ముందు నిలబెట్టడం తథ్యం. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం.

శిక్ష తప్పనిసరిగా ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో మన దేశమంతా ఒకే మాటపై ఉంది. మానవత్వాన్ని విశ్వసించే వారంతా మన వెంటే ఉన్నారు. ఉగ్రవాదుల హేయమైన చర్య మనసున్న ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారికి దేశమంతా మద్దతుగా నిలుస్తోంది. ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదు. ఈ ప్రతికూల సమయంలో మనకు అండగా నిలిచిన ప్రపంచ దేశాల నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా" అని ప్రధాని మోదీ అన్నారు.

# కవిత ఎపిసోడ్‌పై
# కిషన్ రెడ్డి స్పందన

(మొదటి పేజీ తరువాయి)



ఆస్తులు, పదవుల పంచాయితీ ఇదని.. వాళ్ల డ్రామాలో తాము భాగస్వామ్యం కాబోమని స్పష్టం చేశారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిగాయో... మాజీ సీఎం కేసీఆర్ ఆ ఆధారాలను బయట పెట్టాలని సవాల్ చేశారు. ఇది తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని అన్నారు. కవిత ఎపిసోడ్‌పై బీజేపీ నేతలు స్పందించవద్దని కిషన్‌రెడ్డి ఆదేశించారు.

**రాహుల్‌గాంధీకి మెచ్యూరిటీ లేదు...**

పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను భారత ఆర్మీ నేలమట్టం చేసిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన 28 నిమిషాల్లోనే.. కీలక ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసిందని వివరించారు. ఎంతమంది ఉగ్రవాదులు చనిపోయారని.. రాహుల్‌గాంధీ అడిగి ఉంటే సంతోషపడేవాళ్లమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించిన సున్నిత అంశాలపై.. మాట్లాడే విషయంలో రాహుల్‌గాంధీకి మెచ్యూరిటీ లేదని మండిపడ్డారు. భారతసైన్యం ధైర్య, సాహసాలను అనుమానించేలా.. రాహుల్‌గాంధీతో సహా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. సైన్యం పరాక్రమాన్ని బూడిదలో పోసిన పన్నీరు మాదిరిగా.. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సైనికులను అవమానించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజలకు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## 'ఈటెల బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పనిచే-స్తున్నారు'

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీలో ఎవరికి ఎంత ప్యాకేజ్ అందిందో బహిర్గతం చేయాలన్నారు మహేష్ గౌడ్. ఎంపీ ఈటెల రాజేందర్ బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పని చేస్తున్నారని ఆరోపించారు.కాళేశ్వరం కమిషన్ నోటీసుల తర్వాత హరీష్ రావు, ఈటెల సమావేశమయ్యారని, ఈ భేటీలో ఈ భేటీ లో కేసీఆర్ తో ఈటెల ఫోన్ లో మాట్లాడారంటూ మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

**ట్రంప్‌కు భయపడే యుద్ధం ఆపేశారా?**

ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ పై యుద్ధానికి దిగిన భారత్.. మధ్యలో యుద్ధాన్ని ఆపడానికి కారణమేంటని ప్రశ్నించారు మహేష్ గౌడ్. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భయపడే యుద్ధాన్ని మధ్యలో ఆపేశారా? అంటూ నిలదీశారు.'యుద్ధంను మధ్య లో ఎందుకు ఆపారు.ట్రంప్ జోక్యం పై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు. పాకిస్థాన్ భారత్ యుద్ధంలో దేశం సాదించింది ఏంటి?, పోగుట్టుకుంది ఏంటో దేశ ప్రజలకు ఎందుకు చెప్పడం లేదు. యుద్ధం అంటే ఇంధిరా గాంధీ గుర్తుకు వస్తారు. కొన్ని వందల సర్జికల్ స్ట్రైక్స్ ఇంధిరా గాంధీ హాయాంలో జరిగాయి...కానీ ఎప్పుడూ రాజకీయం చేయలేదు' అని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# చైనా త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సమానమైన ఇంజినీరింగ్ అద్భుతం కాళేశ్వరం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సంపద సృష్టించడంతో పాటు సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్యం?' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు.

భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని



భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు వివరించారు.

# రాహుల్ గాంధీని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి)

ఏది పడితే అది మాట్లాడవద్దని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మొట్టికాయలు వేస్తే.. రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. రాహుల్ గాంధీని విమర్శిస్తే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు జగ్గారెడ్డి.

కాంగ్రెస్ చరిత్ర గురించి రఘునందన్‌కి ఏం తెలుసని జగ్గారెడ్డి ప్రశ్నించారు. 544 సంస్థానాలను దేశంలో విలీనం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దని గుర్తుచేశారు. రఘునందన్ ఇంకోసారి రాహుల్ గాంధీ గురించి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని హెచ్చరించారు. బీజేపీ నేతలు చిల్లరగా మాట్లాడితే తాను ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. పీఏసీ కమిటీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనకి ఏ కమిటీలో అవకాశం ఇచ్చినా సంతోషమేనని తెలిపారు. గాంధీ భవన్‌లో ఏ చిన్నపదవి ఇచ్చినా చేస్తానని స్పష్టం చేశారు. సీనియర్లకు అడ్వైజరీ కమిటీలో చోటు కల్పించడం మంచి పరిణామమని జగ్గారెడ్డి పేర్కొన్నారు.



# ఉపాధి హామీ పథకం బకాయిలు వెంటనే చెల్లించాలి.

**పార్ట్ - బి, ఫారెస్టు రెవెన్యూ భూముల సమస్యలను పరిష్కారించాలి.**

**వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి.**

మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు.

ఉపాధి హామీ పథకంలో పెండింగ్ లో ఉన్న కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మెదక్ జిల్లా కలెక్టరేట్ ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘ భాద్యులు, రాష్ట్ర ఉపాధ్యాయులు పద్మ మాట్లాడుతూ...ఖాళీగా ఉన్న ఎఫ్.ఎ పోస్టులను సీనియర్ మెట్లుగా పనిచేస్తున్న మెట్లను ఎఫ్ ఏ లుగా నియమించాలని, పార్టీ బి లో ఉన్న 3వేల ఎకరాల భూ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఫారెస్ట్, రెవెన్యూ భూ సమస్యను పరిష్కరించాలన్నారు. పోడు పట్టాలు ఇవ్వాలని, గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను భూభారతి పోర్టల్ రికార్డులో పొందుపరిచి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాస్తులో ఉన్న రైతులకు సర్వే చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గత మూడు నెలలుగా ఉపాధి కూలీలకు కూలి డబ్బులు చెల్లించకపోవడంతో అప్పుల పాలవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఫిన్ కేర్, బంధన్, స్పందన, టాటా, డి.సి.బి, ఎ.యు స్మాల్ బ్యాంకులకు పేదలు వెళుతున్నరని అసహనం తెలియజేశారు. వారం వారం అప్పులు తెచ్చుకొని కుటుంబాల అవసరాలకు ఖర్చులు కోసం వాడుకుంటున్నారని పనులు లేక పేదలు వార వారం బ్యాంకులకు డబ్బులు కట్టలేక పోవడం వల్ల బ్యాంకు వారు ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని వాపోయారు. ఉపాధి కూలీలకు 800 కూలి పెంచాలన్నారు. ఖాళీగా ఉన్న గ్రామాలలో సీనియర్ మెట్లు ఉపాధి హామీ పనులు కూలీలతో ఎఫ్.ఏలు చేయవలసిన పనులు మాస్టర్ ప్రింట్ మెజర్మెంట్స్ ఫోటోలు డౌన్లోడ్, జాబ్ కార్డు నెంబర్లతో కూలీలకు కూలి వేస్తూ రోజువారిగా పని ప్రదేశానికి తీసుకువెళ్లి తీసుకురావడం, కూలీలను ప్రమాదం నుండి కాపాడుకోవడం లాంటి పనులు చూసుకుంటున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం భూ ప్రక్షాళన పేరుతో జిల్లాలో 3వేల ఎకరాల భూములను పార్ట్ బి లో పెట్టిన భూములన్నీ, ఫారెస్ట్ రెవెన్యూ మధ్య వివాదాస్పద భూములన్ని 17900 ఎకరాలు ఎస్సీ, ఎస్టీ పేదలవే ఉన్నాయని, సర్వే చేసి అర్హులైన వారికి పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోరంకల మల్లేశం, లక్ష్మీ నరసయ్య, శ్రీను, ప్రవీణ్, ఐలయ్య, లక్ష్మి, వినోద, పోచయ్య, మల్లేశం, యాదగిరి, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.







# సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

**హాజరైన ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

ప్రతి ఒక్క పౌరుడు సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉండాలని ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ అన్నారు.శుక్రవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశాని ముఖ్య అతిథిగా ఆయన హాజరై, మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి అంత మొందించి,పాలనలో జవాబుదారీతనం,పారదర్శకంగా అమలు జరగాలని ఇలాంటి చట్టాలు అమలు చేయబడ్డాయని అన్నారు.ప్రతి పౌరుడు చట్టం పై అవగాహన పెంచుకుని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు రవి కుమార్ కి ,కమిటీ సభ్యులకి నియమాల పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ కి జిల్లా కమిటీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్,జిల్లా కమిటీ సభ్యులు బాజ శేఖర్,అడాకుల మండల ప్రధాన కార్యదర్శి మామిళ్ళ శ్రీనివాస్,పెబ్బర్ మండల అధ్యక్షులు శివరాజ్, మధనపురం మండల అధ్యక్షులు కావలి అశోక్ కుమార్, శ్రీరంగపురం మండల అధ్యక్షులు మేకల అశోక్,పెద్దమందడి మండల అధ్యక్షులు నక్క కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలి

**◆ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**

సత్యమేవ జయతే - అచ్చంపేట

అచ్చంపేట: జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాత్రికేయులు కనీస ధర్మం పాటించడం లేదని విమర్శలు ఈమధ్య బాగా పెరిగాయని, అందుకు కారణం మనమేనని చెప్పారు. మన నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడు ప్రజల్లో మనపై గౌరవం పెరుగుతుందని వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులోని అటవీ శాఖ వనమాలిక ఆవరణలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా పాత్రికేయులకు వివిధ అంశాలపై అవగాహన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీనివాస్‌రెడ్డి 'నైతిక నియమాలు, మీడియా చట్టాలు' అనే అంశంపై మాట్లాడుతూ.. మీడియా అకాడమీ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు పాత్రికేయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఈ శిక్షణలో పాత్రికేయులు దాదాపుగా నూటికి 90 శాతం మంది ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారు ఉండడం సంతోషకరమన్నారు. త్వరలోనే పాత్రికేయులకు హైదరాబాద్‌లో వారం రోజులపాటు మీడియా అకాడమీ ద్వారా కంప్యూటర్ శిక్షణ నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నామని, అది కంప్యూటర్‌పై అవగాహన లేని వారందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పత్రికలు మొన్నటి వరకు స్వాతంత్రం కోసం పనిచేశాయని నేడు స్వతంత్ర దేశంలో పత్రికలు పెట్టుబడిదారీ విధానం అమలు పరుస్తూన్నాయని, జర్నలిస్టుల సంక్షేమం కోసం 1952లో మీడియా చట్టం వచ్చిందని వర్కింగ్ జర్నలిస్టులో హక్కుల కోసం ఫ్రెండ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1995లో తీసుకొచ్చిందని, ఐదు రకాల వేతన చట్టాలు వచ్చిన అమలు విషయంలో జాప్యాలు జరుగుతున్నాయని గుర్తుచేశారు.

ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిఫారసు చేసిన అంశాలను క్రోడీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయాలని ప్రెస్ కౌన్సిల్ సిఫారసు చేసిన కేంద్ర ప్రభుత్వం గత మూడేండ్లుగా కాలయాపన చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాత కార్మిక చట్టాలకు కాలం చెల్లిందని, కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దు చేస్తే అందులో వర్కింగ్ జర్నలిస్ట్ యాక్టి కూడా ఉందని గుర్తుచేశారు. ఇలా కాలయాపన చేయడం అన్ని కార్మిక చట్టాలకు చాలా ప్రమాదమన్నారు.

జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించకపోతే, జర్నలిస్టులు నైతిక ప్రమాణం పాటించడం లేదని విమర్శలు ఈమధ్య బాగా పెరిగాయని, అందుకు కారణం మనమేనని మన నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను పరిచరించినప్పుడు ప్రజల్లో మనపై గౌరవం పెరుగుతుందన్నారు. కావున ప్రతి రిపోర్టరు వార్తల విశ్వసనీయతపై దృష్టి కేంద్రీకరించాలని, కనీస ధర్మం తప్పక పాటించినప్పుడే మరింత గౌరవం పెరుగుతుందన్నారు.

నేటి తరంలో పాత్రికేయులు, రాజకీయ నాయకులు, పోలీసుల నుంచి విలేకరులపై ఫిర్యాదుల పరంపర కొనసాగుతుందని ఇది మంచి పద్ధతి కాదన్నారు. అందుకు కారణాలు ఏమైనా ఉన్నప్పటికీ అలాంటి వాతావరణం ఉండకూడదని, పాత్రికేయులపై ఎక్కడ చిన్న దాడి జరిగినా హక్కుల కోసం పోరాటం చేసినప్పుడే మనం అనుకున్న లక్ష్యాలను సాధించుకో గలమని వివరించారు. ఏ పత్రికలో అయినా యజమాని ఉద్యోగి సంబంధాలు ఉంటాయో అతడే జర్నలిస్టని, అతడు పార్ట్ టైం, ఫుల్ టైం అనే అంశం కారణం కాదన్నారు. ఈ సమావేశంలో అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ తోట భావనారాయణ, జిల్లా పాత్రికేయులు సుమారు 80 మంది పాల్గొన్నారు.







# విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య బోధించాలి

**-- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు :

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక విజ్ఞానంపై అవగాహన పెంచి శాస్త్రవేత్తలుగా తయారు చేయాలన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని ఉర్దూ మీడియం బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై అధ్యాపకులకు విద్యా బోధనలపై పలు సూచనలు చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయినుండే విద్యార్థులలో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ శాస్త్రవేత్తలుగా వారు నూతన ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు.శాస్త్రవేత్తల బాల్యం వారి విద్యాభ్యాసం జీవన పోరాటం, నూతన ప్రయోగాల రూపకల్పన వైపుగా దారి తీసిన పరిణామాలను పిల్లలకు వివరించాలన్నారు.విజ్ఞాన శాస్త్ర అధ్యయనం కోసం మనం విదేశాలకు వెళ్ళడం కాదు మన దేశానికి విదేశీయులు బారులు తీరే స్థాయికి మనం ఎదగాలని అది కేవలం నేటి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని రావుల గిరిధర్ పేర్కొన్నారు.ప్రాచీన కాలంలో విద్య వైద్య వైజ్ఞానిక ఖగోళాది మున్నగు శాస్త్రాలలో భారతీయుల సామర్థ్యాన్ని గూర్చి పలు ఉదాహరణలను ఉటంకిస్తూ ఆయన తెలిపారు.ఈ మధ్య జరిగిన యుద్ధంలో మన శాస్త్రవేత్తలు తయారు చేసిన క్షిపణులను ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ గారు గుర్తు చేశారు. భావి తరం సంస్కారవంతమైన స్ఫూర్తి వంతమైన జీవన విధానాన్ని అలవచుకునేలా తయారు చేసే శక్తి సామర్థ్యాలు ఒక్క ఉపాధ్యాయుని పైనే ఉన్నాయని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అనంతరం కోర్స్ డైరెక్టర్ శ్రీమతి మంజులత,జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాసులు ఎఎంఒ మహానంది ఎస్పీ గారిని ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో , సెంటర్ ఇంచార్జి, మంజులత డి ఆర్ పి లు శ్రీనివాసులు, సుదర్శన్ రావు మల్లేష్ కుమార్, సాయి చందర్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# ప్రతి ఒక్కరిని ఒప్పించే పని చేస్తాం

- **రోడ్డు బాధితులకు తగిన న్యాయం చేస్తాం**
- **ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి పట్టణ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణకు సహకరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు.రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వ్యాపార సంస్థల యజమానులతో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నిర్వహించిన సమావేశానికి శాసన సభ్యులు హాజరయ్యారు .ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ..రోడ్డు విస్తరణలో వ్యాపార సముదాయాలు, ఇల్లు కోల్పోయే ప్రతి ఒక్కరికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా అందరిని ఒప్పించే పని చేస్తామని పేర్కొన్నారు.వనపర్తి పట్టణం నుంచి పెబ్బేరు రహదారి, పానగల్ రహదారి విస్తరణకు సంబంధించి వ్యాపారస్తులను ఇళ్ల యజమానులను ఇబ్బంది పెట్టి రోడ్డు విస్తరణ చేపట్టదలుచుకోలేదని, రోడ్డు విస్తరణను యజమానులను ఒప్పించి తగిన నష్ట పరిహారం ఇచ్చి విస్తరణ మాత్రం తప్పకుండా జరుగుతుందన్నారూ.పానగల్ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం వంటి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వనపర్తి పెబ్బేరు రోడ్డు విస్తరణ అనేది భావి తరాలకు, వనపర్తి గౌరవాన్ని కాపాడటానికి చాలా ముఖ్యమని అందువల్ల వ్యాపారస్తులు రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు.వనపర్తికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని,ఎక్కడ లేనివిధంగా సైఫాన్ డ్యామ్, చారిత్రాత్మక పాలిటెక్నిక్ కళాశాల ఇక్కడే ఉన్నాయన్నారు.రోడ్డు ఎన్ని ఫీట్లలో ఉండాలి అనేది ఇప్పటికే టౌన్ ప్లానింగ్ ద్వారా రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా ఒకటి రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ తో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.రోడ్డు ఒకే ప్లాట్ ఫాం పద్ధతిలో వంకరలు లేకుండా అలన్మెంట్ ఉంటుందన్నారు.వనపర్తి పట్టణానికి 2000 సంవత్సరంలోనే ప్లాన్ తయారు చేసి 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదించడం జరిగిందన్నారు.రోడ్డు విస్తరణ ప్రజలకు చాలా అవసరమని,విస్తరణ వల్ల ఎక్కువ లాభం రోడ్డు పక్కన ఉన్న వ్యాపారస్తులకు కలుగుతుందన్నారు.కొంత స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇవ్వడం ,పూర్తిగా స్థలం కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు.రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం టి.డి.ఆర్ తీసుకోవడం చాలా లాభదాయకమని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు.భవిష్యత్తులో డెవలపర్స్ కు అమ్ముకొని నాలుగింతల లాభం పొందవచ్చు అన్నారు.రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులు వారి వాదనలు, అభ్యర్థనలు తెలిపారు. ముందుగా రోడ్డు మధ్యభాగం ఎక్కడి నుంచి కొలతలు చేస్తారో నిర్ణయించాలని అదేవిధంగా రోడ్డు విస్తరణ వంద ఫీట్లు కాకుండా 70 నుంచి 80 ఫీట్ల కు కుదించాలని కోరారు.వ్యాపారస్తుల తరపున అడ్వకేట్ నిరంజన్ పాషా తమ వాదనలు వినిపించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య,ఆర్డీఓ సుబ్రమణ్యం,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,తహసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.





# కొమ్మేపల్లి కాలనీ లో నూతన కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి పట్టణం, సింగరేణి వారి ఆధ్వర్యంలో సుమారు 70 లక్షలు రూపాయలు తో కొమ్మేపల్లి కాలనీ లో నూతన కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన మరియు కొమ్మేపల్లి కాలనీ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాఘుమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మరియు సింగరేణి జి ఏం సాలీమ్ రాజు.

అలాగే కొమ్మేపల్లి కాలనీ ప్రజలు సమస్యలు తెలుసుకొని స్వయంగా కాలనీ సమస్యలు పరిశీలించి, త్రాగునిటీ సమస్య, డ్రైనేజి సమస్య పరిష్కారం గురించి సింగరేణి పి ఓ తో మాట్లాడి త్వరగా సమస్య పరిష్కరించమని తెలియజేసారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఈ దేశానికే ఆదర్శం అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మరియు సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సింగరేణి పి ఓ, సత్తుపల్లి ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సింగరేణి ఉద్యోగులు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణారావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణం మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా మరియు సత్తుపల్లి పట్టణం మరియు సత్తుపల్లి మండలం మరియు కొమ్మేపల్లి కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో చేసిన సేవలు చిరస్మరణీయం

- **ఆర్ ఎస్ఐ యశ్వంత్ రావు కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంగా ఉండాలి.**
- **జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.**

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు.**

పోలీసు విధి నిర్వహణలో చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఆర్ ఎస్ఐ యశ్వంత్ రావు జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ యశ్వంత్ రావు జిల్లా ఎస్పీ పూలమాల శాలువాలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. సర్వీసులో ఎలాంటి రీమార్కులు లేకుండా విధులను పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని ఆర్ ఎస్ఐ యశ్వంత్ రావుకు తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1983వ సంవత్సరంలో యస్వంత్ రావు పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి 42 సంవత్సరాల పాటు సేవలు అందించి శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడంతో పాటు ఆర్ఎస్ఐగా పదవి విరమణ పొందడం సంతోషమన్నారు. ముఖ్యంగా సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకు ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించడం జరిగిందన్నారు. ఆర్ఎస్ఐ యస్వంత్ రావుకు జిల్లా ఎస్పీ మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శైలందర్, ఏ.ఓ. శ్రీమతి మణి, వాళ్య నాయక్, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# భగీరథుడి పట్టుదల అందరిలో ఉండాలి

- **గంగను దేవి నుంచి భూమికి దింపిన మహాతపస్వి భగీరథుడు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

గంగను దివి నుంచి భూమికి దింపిన మహా తపస్వి భగీరథుడని భగీరథుడి సహనం పట్టుదల ప్రతి ఒక్కరిలోనూ ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏకశిల భగీరథ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగీరథుడి పట్టుదల మనందరిలోన ఉండాలని మనం చేపట్టే పనులను పూర్తి చేసే వరకు వదిలిపెట్టకూడదని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించబోతుందని అందులో సగరులకు సైతం రాజకీయ పరమైన అవకాశాలు రాబోతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వనపర్తి నియోజకవర్గంలో జిల్లా స్థాయి నామినేటెడ్ పదవికి మన సగర సోదరుడైన గోవర్ధన్ సాగర్ ను నియమించామని ఎమ్మెల్యే తెలిపారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోని సగరులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ప్రభుత్వం ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గుర్తులు చేశారు. సగరుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుందామని మీ సంఘంలోని ముఖ్యులు మాట్లాడుకునే సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.వనపర్తి పట్టణంలోని సగరుల కోసం కళ్యాణ మండపాన్ని సంబంధించి నివేదికలు తయారు చేయాలని ఎమ్మెల్యే సంఘం నాయకులకు సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, సగర సంగం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు వనపర్తి పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- **బత్తుల సోమయ్య**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

శుక్రవారం ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ లో పాలన అధికారి అరుణ కుమారి కి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య అద్వీరంలో 150 మంది ఉద్యమకారులు మెమోరాండం ఇవ్వడం జరిగింద. ఈ సందర్భంగా బత్తుల సోమయ్య మాట్లాడుతూ, పది సంవత్సరాల బి.ఆర్.యస్ పాలన లో ఉద్యమకారుల ఆశలను అడియాశలు చేసిందని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఋణం తీర్చుకోవాలని ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బత్తుల సోమయ్య అన్నారు. ఉద్యమకారుల సమస్యలను మొమోరాండం రూపంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు నేరవేర్చుతారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారం అప్పగించామన్నారు. ఆనాటి నుండి హామీలు అమలు చేస్తారని కొండత ఆశతో ఎదురుచూస్తూన్నామని, కే.సి.ఆర్ కుటుంబం ఉపయోగం లేని ప్రాజెక్టుల పేరుతో కమీషన్లు కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఉద్యమకారులను విస్మరించారన్నారు. మీరూ ఆ బాటలోనే నడవద్దని, తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు కొయ్య వెంకటనారాయణ పాలకుర్తి కృష్ణ , ఎస్ కే ఫక్రుద్దీన్, జిల్లా అధ్యక్షులు అంబల రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగిడి బిక్షం, జిల్లా నాయకులు అయితే గాని జనార్ధన్, తేలూరి వెంకటేశ్వర్లు, తునుగుపాటి చారి, ఎస్కే అఫ్జల్, జూని అశోక్ సింగ్, ఉల్లోజు వెంకన్న, ఉల్లంగి పద్మ, కుక్క సత్యం, బొల్లి కొండ పాపయ్య, ఒత్య రాజేష్ నాయక్, బోయినపల్లి రామాంజనేయులు, కుర్రి ముత్తయ్య ,వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, ఎల్లు రామస్వామి, జంపని అంజయ్య, కాలింగ్ గురవయ్య, కల్వకుంట్ల లత, తుడుం వీరబాబు, కూరపాటి కృష్ణమూర్తి, తాప్సీ లింగయ్య, గార్ల శేఖర్, గజ్జల ఎల్లయ్య, బండి వెంకన్న, చెరుకూరి శ్రీలక్ష్మి, పెద్దపాక విజయ్, పుల్లూరి చంద్రకళ, జొన్నాడ సింధు, బత్తుల సుమతి, గుడ్ల సావిత్రి, సీతా రత్నం ,అరుణ, తదితరులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# రైతులు వెంటనే వరి నార్లు ప్రారంభించుకోవాలి

- **అధిక వర్షపాతంతో వరి సాగుకు అనుకూలమైన వాతావరణం**
- **రైతులు మంచి దిగుబడుని పొందవచ్చు**
- **రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



మే నెలలో అధిక వర్షపాతంతో నీరు పుష్కలంగా ఉన్నందున రైతులు వెంటనే వరి నార్లు పోసుకొని వ్యవసాయ పనులు ప్రారంభించుకోవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లాల చిన్నారెడ్డి రైతులకు సూచించారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సాగు నీటి వర ప్రదాయని అయిన ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిండటంతో ఎనిమిది (8) గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతుండటం,వర్షాలు కూడా తొందరగా వచ్చిన నేపథ్యంలో రైతులు వెంటనే వరి నార్లు పోసుకునే వ్యవసాయ పనులు ప్రారంభించాలని, ఈ రోహిణికార్తిలోనే వరి నార్లు పోసుకోవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి రైతులకు సూచించారు.జూరాల ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాలోని భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ వంటి పలు సాగు నీటి వనరులకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటున్నందున వరి నార్లు పోవుకునే పనులు తొందరగా ప్రారంభించాలని చిన్నారెడ్డి అన్నారు. ఖరీఫ్ సీజన్ లో తొందరగా వరి నార్లు పోసుకుంటే మంచి దిగుబడి వస్తుందని, కోతలు కూడా తొందరగా పూర్తి చేసుకోవచ్చని, రబీ సీజన్ లో కూడా తొందరగా వ్యవసాయ పనులు ప్రారంభించే అవకాశం ఉంటుందని, అప్పుడు ఉండే అధిక ఎండలతోపాటు వడగళ్ళ వర్షాల ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు అని చిన్నారెడ్డి పేర్కొన్నారు.

నీటిపారుదల శాఖ అధికారులు జూరాల, ఇతర ప్రాజెక్టుల సాగునీటిని రైతులకు సమానంగా అందించాలని, వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు రైతులకు సకాలంలో అందించాలని, విద్యుత్ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి గారు సూచించారు.

తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## ట్రెండ్ సెట్టర్ ఘట్టమనేని కృష్ణ



తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నటుడు కృష్ణ. నిజానికి తెలుగు చిత్రసీమలో ఆయన ఒక ట్రెండ్ సెట్టర్. నట శేఖరునిగా, సూపర్ స్టార్ గా స్వయం కృషితో తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న గొప్పతనం ఆయనది. ఎన్టీఆర్ లాగా పౌరాణికాల, ఏ ఎన్ ఆర్ లాగా సాంఘికాల, కాంతారావు లాగా జానపదాల, శోభన్ బాబు లాగా కుటుంబ కథా భరితమైన, ఉదాత్తమైన వ్యక్తిత్వం కలిగిన పాత్రలలో నటించకున్నా, చిరంజీవి లాగా నృత్యం చేయ లేక పోయినా, ఇవన్నీ పక్కన పెట్టి, మాస్ ఓరియంటెడ్, ఎంటర్టైనర్ కౌబాయ్ జేమ్స్ బాండ్ చిత్రాలలో నటించి, యువతను థియేటర్ బాట పట్టించి, ఎందరికో రోల్ మోడల్ గా నిలిచిన అసాధ్యుడు కృష్ణ. కృష్ణ సాధించింది మామూలు స్టార్ డమ్ కానే కాదు. ఒక సమయంలో ఊరూరా కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలు ఉండేవి అంటే అది సామాన్య విషయం కాదు. సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్స్ పై పట్టు ఉన్న కృష్ణ తెలుగు చిత్ర పరిశ్రమలో చేయని ప్రయోగం లేదు. తెలుగు వెండి తెరకు సరికొత్త ఒరవడులు దిద్దుతూ.. ఆయన పరిచయం చేయని కొత్త ప్రయోగం అంటే అతిశయోక్తి కాదు. కృష్ణ (ఘట్టమనేని శివరామ కృష్ణ మూర్తి) తెలుగు సినిమా నటుడు, దర్శకుడు, నిర్మాత. 1942 మే 31 న గుంటూరు జిల్లా, తెనాలి మండలం తెనాలి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలోని బుర్రిపాలెం గ్రామస్తులైన ఘట్టమనేని వీర రాఘవయ్య చౌదరి, నాగరత్న దంపతుల పెద్ద కొడుకుగా జన్మించాడు. 1964లో ప్రముఖ దర్శక నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్ళతో తాను తీస్తున్న తేనె మనసులు కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు తన ఫోటోలు పంపించి, పలు వడపోతల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ద్వారా కృష్ణన ఇద్దరు కథా నాయకుల్లో ఒకడిగా ఎంపిక కాబడినాడు. అలా తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టిన కృష్ణ నట జీవితం ఉదయం, మధ్యాహ్నం మాత్రమే కాక మూడవ షిఫ్ట్ రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జామున 2 గంటల వరకు ఉండేది. చివరికి నిద్ర పోతున్న సమయంలో కాస్ట్యూమ్స్ వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరిం చుకున్న సందర్భాలు ఉన్నాయి. 1968లో కృష్ణ నటించిన 10 సినిమాలు, 1969లో రికార్డు స్థాయిలో 19 సినిమాలు, 1970లో 16 సినిమాలు, 1971లో 11 సినిమాలు, 1972లో 18 సినిమాలు, 1973లో 15 సినిమాలు, 1974లో 13 సినిమాలు, 1975లో 8 సినిమాలు విడుదల కావడం గమనార్హం. 1972లో ఒకే ఏడాది 17 సినిమాలను విడుదల చేసి రికార్డు సృష్టించాడు. ప్రపంచం లో మరే సినీ నటుడికీ ఇలాంటి రికార్డు లేదు. తెలుగులో "తొలి జేమ్స్ బాండ్ సినిమా" (గూఢచారి 116), తొలి "కౌబాయ్ సినిమా" (మోసగాళ్ళకు మోస గాడు), తొలి "ఫుల్ స్కోప్ సినిమా" (అల్లూరి సీతారామ రాజు), "తొలి 70 ఎంఎం సినిమా" (సింహాసనం) వంటివి సూపర్ స్టార్ కృష్ణ సినిమాలే. తెలుగులో సాంతకేతికం గానూ పలు తొలి తెలుగు సినిమాలు కృష్ణవే. కొల్లేటి కాపురంతో తెలుగులో ఆర్.ఓ. సాంకేతికత పరిచయం చేశాడు. మొదటి ఓఆర్‌డబ్ల్యు కలర్ సాంకేతిక తతో తీసిన సినిమా గూడుపు ఠాణి. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం భలే దొంగలు. తెలుగులో 70 ఎంఎం సాంకేతికత ఉపయోగించిన తొలి సినిమా సింహాసనం. సింహాసనం సినిమా స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి తెలుగు సినిమా. అల్లూరి సీతారామరాజు తెలుగులో ఫుల్‌స్కోప్ సినిమాల్లో మొదటిది. బాక్సాఫీస్ రికార్డుల పరంగా చూస్తే, మద్రాస్ నగరంలో వంద రోజులు పూర్తిచేసుకున్న తొలి తెలుగు చిత్రంగా చీకటి వెలుగులు, హైదరాబాద్ నగరంలో ఏడాది పాటు ఆడిన తొలి తెలుగు సినిమాగా అల్లూరి సీతారామరాజు నిలిచిపోయాయి.1982లో భవనం వెంకట్రామ్ ప్రభుత్వం హైదరాబాద్లో పద్మాలయా సంస్థకు స్టూడియో నిర్మించు కోవడానికి జూబ్లీ హిల్స్ లో 10 ఎకరాల స్థలాన్ని ఇవ్వగా, 1983 నవంబరు 21న నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేతుల మీదుగా పద్మాలయా స్టూడియోస్ ప్రారంభింప చేసుకుని కృష్ణ స్టూడియో యజమాని అయ్యాడు.స్వంత నిర్మాణ సంస్థ పద్మాలయా పిక్చర్స్ ద్వారా 1971లో తీసిన మోస గాళ్ళకు మోసగాడు మాత్రం భారీ విజయాన్ని, సాహసిగా కృష్ణకు పేరును తెచ్చి పెట్టింది. మోస గాళ్ళకు మోసగాడు సినిమా ఆంగ్లం లోకి ట్రెజర్ హంట్ పేరిట అనువాదమై 123 దేశాల్లో విడుదలైంది, మంచి విజయాన్ని సాధించింది. కృష్ణకు 1997లో ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం, 2003లో ఎన్టీఆర్ జాతీయ పుర స్కారం, 2008లో ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, 2009లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం వంటి గౌరవాలు లభించాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వం కృష్ణను గౌరవిస్తూ ఓ పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసింది. 1976లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి కె.వి.రఘునాథ రెడ్డి చేతుల మీదుగా కృష్ణ "నటశేఖర" బిరుదును అందుకున్నాడు. 1972లో జైఆంధ్ర ఉద్యమం జరిగినప్పుడు కృష్ణ ఆ ఉద్యమానికి బహిరంగంగా మద్దతు నిచ్చాడు. 1984 అక్టోబరులో ఇందిరా గాంధీ దారుణహత్యకు గురైనప్పుడు కృష్ణ ఆమె అంత్యక్రియలకు ఢిల్లీవెళ్ళి, రాజీవ్ గాంధీని కలవడం జరిగింది. అలా 1984లో కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 1989లో కృష్ణ కాంగ్రెస్ తరఫున ఏలూరు లోకసభ నియోజక వర్గం నుంచి పోటీచేసి విజయం సాధించాడు. 2009 ఎన్నికల్లో వై.ఎస్.రాజశేఖర రెడ్డి కోరక మేరకు కాంగ్రెస్ పార్టీకి కృష్ణ కుటుంబం నైతిక మద్దతు అందించింది. కరువు బాధితుల సహాయ నిధికి సినిమా తారల యాత్ర పేరుతో 1972 అక్టోబరు 28 నుంచి నవంబరు 2 వరకు విజయవాడ, తెనాలి, గుంటూరు, రాజమండ్రి, హైదరాబాద్ లలో తోటి నటీనటులు, సాంకేతిక నిపుణులను కూడగట్టి కార్యక్రమాలు నిర్వహించాడు. వచ్చిన డబ్బు సహాయ నిధికి అందిం చారు. ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు, పద్మాలయా స్టూడియో అధినేత, మాజీ ఎంపీ, సూపర్‌స్టార్ కృష్ణ (80) 2022 సంవత్సరం నవంబర్ 15న కార్డియాక్ అరెస్టుకు గుర్తై, ఆసుపత్రికి తరలించబడి చికిత్స పొందుతూ తనువు చాలించి, ఆయన తుదిశ్వాస విడిచి, అశేష అభిమానులను శోక సంద్రంలో ముంచి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు.

# పంటల బీమాతో రైతుకు ధీమా

సాగుకు సకల కోటి కష్టాలు అన్నట్టు పొలం దున్ని విత్తనం వి త్తినప్పటి నుండి కోత కోసి అమ్మేవరకు అన్నదాత అనునిత్యం ఏదో ఒక సమస్యను ఎదుర్కొవాల్సి వస్తున్నది. అందులో ప్ర ధానంగా ప్రకృతి వైపరీత్యాలు గురించి చెప్పాల్సిన అవసరం లేదు. మన దేశంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడి అనేక సార్లు పంటలు నష్టాని కి గురై రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు ప్రతి సంవత్సరం పునరావృతం అవ్వడం వల్ల రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. మన రాష్ట్రంలో గత కొన్ని నెలల వ్యవధిలోనే అకాల వర్షాల కారణంగా లక్షల ఎకరాలలో వరి, మామిడి వంటి చేతికి వచ్చిన పంటలు దెబ్బతిని రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టానికి కారణమయ్యాయి. భారతదేశంలో 61% రైతాంగం నికర సాగు విస్తీర్ణంలో సుమారుగా 55% వర్షాధార పంటలు పం డిస్తున్నారు. అందువల్ల వర్షాధార వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థ, ఆహార భద్రతకు కీలకమైనది. ప్రస్తుతం ఇది మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దాదాపు 40% వాటా కలిగి ఉంది. వర్షాధార పంటలకు ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్ర నష్టం కలుగుతున్నది. ఈ తరుణంలో ప్రకృతి వైపరీత్యాల నుండి రైతులను రక్షించడం, తదుపరి సీజన్‌కు వారి రుణ అర్హతను నిర్ధారించడం, వ్యవసాయ ఉత్పత్తి, మార్కెటింగ్ వ్యవస్థలో ప్రమాదం, దుర్బలత్వ సమస్యలను ఎదుర్కోవడానికి బహుళ విధానాలను అవలంబించాలి. అందులో పంట బీమా ప్రధాన మైనది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ బీమాకు తక్కువ డిమాండ్ ఉన్న అంశం. ఎందుకంటే ప్రీమియంలు ప్రతి సంవత్సరం వసూలు చేయబడతాయి. కానీ నష్టపరిహా రాలు చాలా అరుదుగా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు మాత్రమే చెల్లించబడతాయి అన్నది సాధారణ రైతు భావన. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు కొన్ని దశాబ్దాలకు పూర్వం నుంచి బీమా పథకాలను అమలు చేస్తున్నాయి. వాటిలో ద్రాక్ష రైతులకు వడగళ్ల బీమా రూపంలో మొదటి పంట బీమా కార్య క్రమం 1820లలో ఫ్రాన్స్, జర్మనీ లాంటి దేశాలలో ప్రారం భించబడ్డాయి. 1883లో అమెరికాలో పొగాకు పంట కోసం ప్రారంభమైంది. అదే విధంగా, అమెరికాలో మొట్టమొదటి బహుళ ప్రమాద పంట బీమా (ఎంపిసిఐ) 1939లో ఫెడరల్ క్రాప్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటుతో ప్రారంభమైంది. మన దేశంలో ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ళు, పంటల పాక్షిక లేదా పూర్తి వైఫల్యానికి దారితీసే వ్యాధులు వంటి వివిధ ప్ర మాదాల నుండి వ్యవసాయ సమాజాన్ని బీమా చేయడానికి భారత ప్రభుత్వం గత మూడు దశాబ్దాలుగా అనేక పంట బీమా పథకాలను ప్రవేశపెట్టింది. అందులో 1985లో ప్రా రంభించబడిన సమగ్ర పంట బీమా పథకం (సిసిఐఎస్), దేశవ్యాప్తంగా మొట్టమొదటి పథకం. 1999లో సిసిఐఎస్ స్థానంలో జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎన్ఎఐఎస్) ప్రవేశపెట్టారు.



అదే విధంగా, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల నుండి రైతులకు కలిగే నష్టాలను తగ్గించడం కోసం 2007 నుండి వాతావరణ ఆధారిత పంట భీమా పథకాన్ని (డబ్లుబిసిఐఎస్) ప్రారంభించారు. ఆ తర్వాత సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎంఎన్ఎఐఎస్) తీసుకొచ్చారు. 2013 14లో ఎంఎన్ఎఐఎస్, డబ్లుబిసిఐఎస్‌లను విలీనంచేసి జాతీయ పంట బీమా కార్యక్రమాన్ని (ఎన్‌సిఐపి), ఎన్ఎఐఎస్ స్థానంలో ప్రవేశపెట్టి 2015 16 వరకు కొనసాగించారు. 2016లో, ఎన్ఎఐఎస్, ఎన్‌సిఐపిల స్థానంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రస్తుతం అనేక రాష్ట్రాలలో కొనసాగుతున్నది. భారతదేశ జాతీయ పంటల బీమా పథకం అయిన ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన పథకం, రైతుల దరఖాస్తుల సంఖ్య పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద పంటల బీమా పథకం. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన %ద% పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత బీమా పథకం (ఆర్‌డబ్లుబిసిఐఎస్) 2016 17 నుండి 2023 24 వరకు కలిపి దేశం మొత్తం రైతు దరఖాస్తులు 63.19 కోట్లు కాగా, బీమా చేయబడిన ప్రాంతం 42.21 కోట్ల హెక్టార్లలో బీమా మొత్తం రూ. 17,29,395 కోట్లు. రాష్ట్రంలో 2022 23లో మొత్తం రైతు దరఖాస్తులు 36.36 లక్షలు కాగా, బీమా చేయబడిన ప్రాంతం 37.83 లక్షల హెక్టార్లు, చెల్లించిన బీమా మొత్తం రూ. 25,529.70 కోట్లు. వ్యవసాయ పంటల బీమా పథకాల పనితీరు మీద భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక 2017 ప్రకారం మన దేశంలో అమలవు తున్న పంట బీమా పథకాల అమలులో అనేక సమస్యలను ఎదురవుతున్నాయి. అందులో ప్రధానంగా పంటల దిగుబ డిపై పంట కోత డేటా, పంట బీమా పథకాల మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫైడ్ ప్రాంతాలలోని అన్ని నోటిఫైడ్ పంటలకు పంట దిగుబడిని అంచనా వేయడానికి అవసరమైన సంఖ్యలో పంట కోత ప్రయోగాలను (సిసిఇ) ప్లాన్ చేసి నిర్వహించాలి.

అయితే అవసరమైన దానికంటే తక్కువ పంట కోత ప్రయో గాలను (సిసిఇ) నిర్వచించబడుతున్నాయి. అదే విధంగా, ఒకే భూమిపై బహుళ రుణాలు పొందడం, రైతులు పంటల బీమా ప్రీమియం అధికంగా వున్నాయని భావిస్తున్నారు. క్లెయిమ్ పరిష్కారంలో జాప్యం వంటి అనేక సవాళ్లుగా కొన సాగుతున్నాయి. అంతేకాకుండా, పథకం బీమా చేయబడిన ప్రాంతం విత్తిన విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉంటుంది. వ్యవ సాయ ఉత్పత్తి, పంట నష్టం, వాతావరణ సమాచారం, పంట ప్రమాద దుర్బలత్వ సూచిక, వాతావరణ ఆధారిత పంట బీమా నమూనాలను అనుసంధానించడం వల్ల అర్హులైన వారందరికీ సరైన సమయంలో పంట బీమాను అందించవచ్చు. అందు కుగాను ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనం, రిమోట్ సెన్సింగ్ వంటి మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చి సకాలంలో, పారదర్శకంగా నష్టం అంచనా వేయడంతో పాటు ఆమోదయోగ్యమైన క్లెయిమ్‌లను సకాలంలో పరిష్కా రం కోసం వైఇఎస్‌టిఇసిహెచ్ (టెక్నాలజీ ఆధారిత దిగుబడి అంచనా వ్యవస్థ) 2023 నుండి ప్రవేశపెట్టబడిరది. జాతీయ పంట బీమా పోర్టల్, బీమా కంపెనీలు పంట దిగుబడి డేటా/ పంట కోత ప్రయోగాలు, రాష్ట్ర భూమి రికార్డులను లాంటి మొదలగు సమాచారాన్ని ఇవ్వవడానికి సిసిఇ అగ్రియాప్ రూ పొందించింది. అదే విధంగా, కచ్చితమైన వాతావరణ సమా చారాన్ని అందించడం కోసం వాతావరణ సమాచారం, నెట్‌వ ర్క్ డేటా సిస్టమ్స్ (డబ్లుఐఎన్‌డిఎస్) బ్లాక్ స్థాయిలో ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు (ఎడబ్లుఎస్), పంచాయతీ స్థాయిలో ఆటోమేటిక్ రెయిన్ గేజ్‌లు (ఎఆర్‌జిఎస్) ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకుం ది. అయితే ప్రస్తుతం ఉపయోగించే రిమోట్ సెన్సింగ్, డ్రోన్లు, స్మార్ట్ ఫోన్లు వంటి సాంకేతిక పరిజ్ఞానాలు బీమా చేయబడిన ప్రాంతం, నష్టాల స్థాయి అంచనాలను నిర్వహిస్తున్నప్పటికీ అది ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. ఈ తరుణంలో దేశవ్యా ప్తంగా ప్రాంతాలవారీగా సంబంధిత ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాలను అంచనా వేయడానికి నూతన సాంకేతిక విధానాలు ఉపయోగించి పంట నష్టాలను ప్రభుత్వ, స్వతంత్ర ఏజెన్సీల ద్వారా కచ్చితంగా అంచనా వేయాలి. అదే విధంగా బీమా చేయబడిన రైతులు, పంట నష్టాల వివరాలను సమగ్ర సమాచారాన్ని నిర్వహించాలి. అంతేకాకుండా బీమా పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంట బీమా పథకాల కిందకు పెద్ద సంఖ్యలో రైతులను తీసుకు రావాలి. అందుకు ప్రభుత్వాలు తక్కువ ప్రీమియర్లతో పంటల బీమా పథకాలను రైతుల ముందుకు తెచ్చి పంట బీమాలకు సం బంధించిన వివరాలను విస్తృత స్థాయిలో అవగాహన కల్పించ డం వల్ల రైతు సోదరులు పంట నష్టాల వల్ల కలిగే ఆర్థిక నష్టా లను పంటల బీమా రూపంలో పొంది ధీమాగా ఉండగలరు

# జి.ఓ నెం. 3ను పునరుద్ధరించాలి

ఆదివాసీ సమాజాన్ని, ఆదివాసీ అస్తిత్వాన్ని, ఆదివాసీ ఆత్మగౌరవాన్ని అంతం చేసేందుకు ఏజెన్సీలోకి వల సవాదులు, గిరిజనేతరులు క్రమక్రమంగా ఏజెన్సీ హక్కులు, చట్టాలను కాలరాస్తూ అన్ని విధాలుగా కొల్లగొడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసు లకు దక్కవలసిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సైతం ఆక్రమిస్తూ ఆదివాసుల నోటి దగ్గర ఉన్న కూడు కూడా లాక్కుంటున్నారు. భారత రాజ్యాంగం కల్పిం చిన ఏజెన్సీ 5వ షెడ్యూల్ భూభాగంలో అడవి బిడ్డల హక్కులను, భూములను, రిజర్వేషన్లను దర్జాగా అనుభవిస్తున్నారు. ఏజెన్సీలో జి.ఓ నెం. 3 సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టును ఆశ్రయించి సామాజిక న్యాయాన్ని సమాధి చేశారు. ఆదివాసులు, అడవి బిడ్డలు నాగరికత సమాజానికి దూరంగా జీవిస్తూ అనుక్షణం దినదిన గండంగా తమ మనుగడ కోసం, అస్తిత్వం కోసం పోరాటం చేస్తున్న తరుణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆనాటి ఆదివాసీల పోరాటాలను చూసి చలించిపోయి ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసు లకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు.

1986 సంవత్సరంలో జి.ఓ నెం. 275ను జారీ చేశారు. ఆదివాసీ, అడవి బిడ్డలకు 100% రిజర్వేషన్ అవకాశా న్ని కల్పిస్తూ మరో 18 జిఓలను కూడా జారీ చేశారు. నేటి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విశాఖపట్నం, విజ యనగరం, తూర్పుగోదావరి జిల్లాలు, తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జి ల్లాలలో ఏజెన్సీ టీచర్లు, విఆర్ఓ, విఆర్ఎ, ఎఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, డిప్యూటీ సర్వేయర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఫారెస్ట్ ఆఫీసర్లు, పోలీస్ శాఖ, ఆశ్రమ పాఠశాల అసిస్టెంట్లు, వంట మనిషి, కమాటీ, వాచ్‌మెన్, స్వీపర్లు వివిధ ఉద్యోగాల్లో సుమారు 50 వేల మంది ఆనాటి ఆదివాసీ నిరుద్యోగ యువత ఉద్యో గాల ద్వారా లబ్ధి పొందారు. 1998వ సంవత్సరంలో జి.ఓ నెం. 275ను కొందరు వలసవాద గిరిజనేతరులు అక్రమంగా చట్టవిరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటి వ్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేసి రద్దు చేయించారు. 1998లో గిరిజన సంక్షేమ పరిషత్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 275 జిఓను పునరుద్ధరించాలని ఆదివాసీ సమాజం ఉవ్వెత్తున ఉద్యమాలను ఉధృతం చేశారు. ఆ ఉద్యమాలను చూసిన ఆదివాసులపై అభిమానంతో ఆనాటి జిల్లా కలెక్టర్ గిరిధర్ 275 జిఓ స్థానంలో మరో జిఓను రూపొందించాలని గిరిజన సంక్షేమ శాఖకు సిఫార్స్ చేశాడు. కలెక్టర్ సిఫారసులను పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ 275 జిఓ స్థానంలోనే జి.ఓ నెం. 3ను 10 జనవరి 2000 సంవత్సరం జారీ చేసింది. ఆదివాసీ సమాజంలో ఆదివాసులకు, ఆదివాసులచే విద్యని బోధించడం, నిరుద్యోగాన్ని తొలగించడం ము ఖ్యఉద్దేశం. కానీ ఆచరణలో వలసవాదులైన లంబా డీలకే అత్యధిక ఉద్యోగాలు పొందిన చరిత్ర సజీవ సా క్ష్యంగా నిలుస్తుంది. ఫలితంగా ఆదివాసీ సమాజంలో ఉపాధి, ఉద్యోగలు ఇక పగటి కలగానే మారే అవకాశం ఉంది. ఆదివాసులకు 100% ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నప్పటికీ సగం చట్టవిరుద్ధంగా వలస వచ్చిన లంబాడీలు దోచుకున్నారు. ఏమాత్రం ఆదివా సులకు ఉపాధి, ఉద్యోగాలు వచ్చే అవకాశం లేకుండా పోయింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 (2) ప్రకారం వలసవాదులు, గిరిజనేతరులు ఏజెన్సీలో నివ సించడానికి అవకాశం లేనప్పుడు అదే ఏజెన్సీలో ఉద్యో గాలు ఎలా చేస్తారో? ఆదివాసులకు ప్రస్తుతం పాలిస్తు న్న రాజకీయ పార్టీలు, న్యాయస్థానాలు సమాధానం చెప్పాలి. సుప్రీం కోర్టు సమత జడ్జిమెంట్ లో ఏజెన్సీలో కూడా ప్రభుత్వాన్ని గిరిజనేతరుడు గానే చూడాలని తీర్పు వెలువరించిన విషయం మర్చిపోయారా..? 2001న జి.ఓ నెం. 3 నీ సమర్థిస్తూ హైకోర్టు ఫుల్ బెంచ్ జడ్జిమెంట్ ఆదివాసులు కనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. హైకోర్టు జడ్జిమెంట్‌ను సుప్రీం కోర్టులో గిరిజనేతరులైన బోడ వెంకటేశ్వర్లు, లీలా ప్రసాదులు సవాల్ చేశారు. 2002 సంవత్సరంలో జరిగిన సుప్రీం కోర్టు వాదనలు గిరిజనేతరులకు స్టే ఇచ్చుటకు నిరాకరించింది. సుప్రీం కోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలాలు చేయడం వల్ల 2000 సంవత్సరం నుండి 2008 వరకు ఏజెన్సీ డీఎస్సీలను యధావిధిగా కొనసాగించారు. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో 9 జిల్లాలలో సుమారు 2000 వేలకు పైగా ఆదివాసులు ఉపాధ్యాయులుగా నియామకాలు పొందారు.

అనంతరం వలసవాదులు, గిరిజనేతరులు కుట్రలు కుయుక్తాలతో జి.ఓ నెం. 3 ను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తే సుప్రీం కోర్టు 22 ఏప్రిల్ 2020న రద్దు చేయడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అందనంత దూరంగా అడవులకు పరిమితం చేసింది. నాటి నుంచి నేటి వరకు ఆదివాసీ హక్కుల



కోసం.. ఆత్మగౌరవం కోసం ఆదివాసీ ప్రజలు ఆగ్ర హంతో అనేక ఉద్యమాలు పోరాటాలు కొనసాగి స్తూనే ఉన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో మా ఊర్లో మా రాజ్యం మా ఉద్యోగాలు మాకే కావాలి అంటూ ఆదివాసీ ఐక్య సంఘాల జెఎసి, ఆదివాసీ ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీల ఆధ్వర్యంలో మన్యంలో మరో పోరాటానికి సిద్ధమయ్యారు. బందులు, రాస్తా రోకోలు, నిరసనలు, రిలే నిరాహార దీక్షలు, రైల్ రోకోలతో ఉద్యమ ఆగ్రహ జ్వాలలు అలుముకున్నా యి. సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ ఏజెన్సీ ప్రాంతంలోని స్థానిక ఆదివాసులకే ఉద్యోగా అవకాశాలు కల్పిస్తామని గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అంతేకాదు సుప్రీం కోర్టు మార్గదర్శ కాలను పాటిస్తూనే రద్దు అయిన జి.ఓ నం:3ను పునరుద్ధరించేందుకు చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడిరచారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదివాసీ ఆడబిడ్డ మంత్రి సీతక్క ఆదివాసీ బిడ్డగా చొరవ తీసుకొని తమ ఆదివాసీ బిడ్డల ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అటు ప్రభుత్వం, ఇటు గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి తెలంగాణలో జి.ఓ నెం. 3కు పు నర్జీవం పొయ్యాలని ఆదివాసీ నిరుద్యోగ యువకులు, విద్యార్థులు, ఆదివాసీ సమాజం కోరుకుంటుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి పట్టణం: స్థానిక విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు, ఉమామహేశ్వరి దంపతుల కూతురు పసుపులేటి కావ్య వివాహము గంపలగూడెం మండలం గాదేవారిగూడెంకు చెందిన కరకుల మహేష్ తో ఈనెల 23న సత్తుపల్లిలో జరిగింది.సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి, దయానంద్ దంపతులు శుక్రవారం మధ్యాహ్నం స్థానిక రాజీవ్ రోడ్డులో నివాసముంటున్న నాగేశ్వరరావు స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులు కావ్య, మహేష్ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సృజన, లైవ్ స్వచ్ఛంద సంస్థ ల నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బొల్లేపల్లి మధుసూదన రాజు, నీలాద్రిశ్వర ఆలయ ట్రస్ట్ డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి సలహా కమిటీ సభ్యుడిగా డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

- **హర్షం వ్యక్తం చేసిన మోజర్ల మాజీ సర్పంచ్ గట్టుమన్యం**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గురువారం టీపీసీసీ సలహా కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, మోజర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్యం మాట్లాడుతూ... గ్రామస్థాయి నుండి అంచలంచలుగా ఎదుగుతూ జాతీయస్థాయిలో టిపిసిసి అడ్వైజరి సభ్యులుగా నియమితులైనందుకు హర్షం వ్యక్తం చేశారు.చిన్నారెడ్డిని 2024 ఫిబ్రవరి 24న తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఫిబ్రవరి 29న మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాడని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం టిపిసిసి అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులైనందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పాఠశాలల నిర్మాణాలపై కలెక్టర్ తో సమావేశమైన ఎమ్మెల్యే మేఘారెడ్డి

- **నిర్మాణాలు ,నమూనాలపై టెండర్లపై సుదీర్ఘ సమీక్షా**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యనభ్యసించిన వనపర్తి పట్టణంలోని ఉన్నత పాఠశాల,జూనియర్ కళాశాలల ఉన్నతీకరణ తో పాటు ఇంటిగ్రేటెడ్ హబ్బు నిర్మాణాలకు సంబంధించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వారు పాఠశాలల నిర్మాణం,నిర్మాణ నమూనాలపై సమీక్షించారు,ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ తో పాటు పాఠశాల నిర్మాణాలకు సంబంధించిన టెండర్లకు త్వరలోనే కాల్ ఫర్ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈఈ రాంచంద్రన్, డి ఈ వెంకట్ రెడ్డి, ఆర్వి కన్సల్టెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ షాపులపై టాస్క్ ఫోర్స్ టీం తనిఖీలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

మండలంలోని ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలో భాగంగా శుక్రవారం పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని ఫర్టిలైజర్ షాపులలో పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. గత రెండు రోజులుగా మండలంలోని వివిధ గ్రామాలలో ఫర్టిలైజర్ షాపులలో టాస్క్ ఫోర్స్ టీం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సైదులు యాదవ్ మాట్లాడుతూ.. వ్యాపారస్తులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ముందర ఎస్సై శివకుమార్, మండల వ్యవసాయ అధికారి సైదులు యాదవ్ పాల్గొన్నారు.

# పులిగుండాలా లో ‘‘ఎకో టూరిజం’’

- **ప్రాజెక్ట్ ఏర్పాటు చేయుటకు పరిశీలించిన తుమ్మల!**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి నియోజకవర్గం లోని పెనుబల్లి మండలం లో పులిగుండాలా ప్రాజెక్ట్, అక్కడే వున్న కనిగిరి గుట్టలు, విరభద్ర స్వామి ప్రాచీన గుడి కట్టడాలను పరిశీలించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎకో టూరిజం ఏర్పాటు చేయుటకు ఆ ప్రాంతాలని పరిశీలించి, అధికారులు తో పలు విషయాలు పై మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాఘమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.

తుమ్మల మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గం లో పులిగుండాల అటవీ ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో రాష్ట్రం లోనే ఒక గొప్ప టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రస్తుతం సుమారు 4.5 కోట్ల రూపాయలు తో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అందించ బోతుంది అని తెలిపారు. పర్యాటకులు 2,3 రోజులు ఇక్కడే వుండే విధంగా రూమ్స్, హోటల్స్, ఆహ్లాద కరమైన ఏర్పాట్లు, బోటింగ్ ఏర్పాట్లు చెయ్యనున్ననట్లు తెలిపారు.

మట్టా రాఘమయి మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గం లో నీలాద్రి గుడి అటవీ ప్రాంతం కూడా మంచి టూరిజం ప్రాంతంగా కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో ఏర్పాటు చేస్తాము అని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ను సంక్షేమ అభివృద్ధి లో మరియు సత్తుపల్లి నియోజకవర్గంను గొప్ప టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి బట్టి విక్రమార్క కి, తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పత్రిక సమావేశంలో ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో, ఎమ్మెల్యేగా మేము గెలిచాగా మా హయాంలో సత్తుపల్లి నియోజకవర్గం టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చెందటం అదృష్టం అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు, సత్తుపల్లి నియోజకవర్గం ప్రభుత్వ అధికారులు, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, ఫారెస్ట్ డి ఎఫ్ ఓ, సి సి, ఎఫ్ డీ ఓ, ఆర్ డి ఓ ఏ సి పి, సత్తుపల్లి ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి మరియు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## 12 మంది మైనర్ డ్రైవర్లకు జరిమానా విధించిన న్యాయస్థానం

- **ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వాహనాలు నడిపిన 12 మంది మైనర్లకు ఒక్కొక్కరికి రెండు వందల రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా గౌరవ శ్రీమతి బి. రజిని (మొదటి అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ( జువెనైల్ జస్టిస్ బోర్డు ) న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. కావున మైనర్ డ్రైవింగ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని.. పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు.

## ఎంపీ సిఫారసుతో ఎల్ వోసీ పత్రం మంజూరు

- **నిమ్స్ లో మోకాలి శస్త్ర చికిత్సకు రూ. 75,000 కేటాయింపు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని గాంధీ నగర్ కు చెందిన కొలకాని పరిమళ అత్యవసర వైద్య చికిత్స కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ. 75 వేలకు ఎల్ వోసీ పత్రం మంజూరైంది. ఇటీవల బాధితురాలు ఎంపీ ని కలిసి మోకీళ్ళ నొప్పితో చాలా ఇబ్బంది పడుతున్నానని, ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంది. వెంటనే స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి.. ప్రత్యేక శ్రద్ధ చూపి హైదరాబాద్ లోని నిమ్స్ లో మోకాలి శస్త్ర చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 75,000లను మంజూరు చేయించారు. ఈ మేరకు శుక్రవారం ఎల్ వోసీ మంజూరు పత్రాన్ని హైదరాబాద్ లోని తన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు.. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## బేతుపల్లి గ్రామంలో పర్యటించిన మువ్వా!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో దొడ్డా శ్రీనివాసరావు ని, మన్నేని సత్యనారాయణ ని ఆరోగ్య రీత్యా పరామర్శించిన టీజిఐడిసి చైర్మెన్ మువ్వా విజయబాబు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# టిజెఎఫ్ రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

- **తెలంగాణ కోసం పోరాడిన ప్రతి జర్నలిస్ట్ ఆహ్వానితులే**
- **టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001, మే 31న అల్లం నారాయణ సార్ సారథ్యంలో 'తెలంగాణ జర్నలిస్టుల ఫోరం'గా ఏర్పడి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని 2001 నుండి 2014 వరకు అనేక పోలీస్ కేసులు, లాఠీ దెబ్బలు, జైలు పాలైనప్పటికీ పోరాటం ఆపకుండా తెలంగాణను సాధించుకున్నాం అన్నారు. తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టు సంఘంగా టీజేఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో హైదరాబాదులో శనివారం జరిగే టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి జర్నలిస్టులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీజేఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టు సంఘంగా టీజేఎఫ్ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. టిజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్ గా అల్లం నారాయణ సార్ సారథ్యంలో తెలంగాణ జర్నలిస్టులకు నలభై కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, మరణించిన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం, భార్యలకు పెన్షన్, చదువుకునే పిల్లలకు ఆర్థిక సాయం ఇలా జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. అనంతరం జర్నలిస్టులు రజతోత్సవ సభలను జయప్రదం చేయాలని ఖమ్మం పట్టణంలో ప్రెస్ క్లబ్ నుండి పాత బస్టాండ్, జడ్పీ సెంటర్, బైపాస్ రోడ్డు, డిఆర్డీఏ, బస్ డిపో మీదుగా మయూరి సెంటర్లోని అమరవీరుల స్థూపం వరకు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. రేపు హైదరాబాద్ లో జరిగే రజతోత్సవ వేడుకలకు ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నుండి ఉదయం 6 గంటలకు బస్సులు బయలుదేరును. జర్నలిస్టులు సమయపాలన పాటించి రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, జిల్లా నాయకులు విజేత, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, అమరవరపు కోటేశ్వరరావు, కాపర్తి నరేందర్, టీఎస్ చక్రవర్తి, శ్రీధర్ శర్మ, తిరుపతిరావు, ఉత్కంఠం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షకార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, పాశం వెంకటేశ్వర్లు, హుస్సేన్, కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, మూల జీవన్ రెడ్డి, మోహన్, కిరణ్, సాయి, ఏబీఎన్ సాయి, పానకాలరావు, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్, వెంకట కృష్ణారావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, సునీల్, యాదగిరి, గిరి, వెంపటి నాయుడు, పెంటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.






# పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి...

◆ **రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ అని, ఆలాంటి వారిని ఉపేక్షించేది లేదని, అడవిని నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శనివారం మంత్రి, ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులి గుండాల ప్రాజెక్టు వద్ద ఏకో టూరిజం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పరిశీలించారు. పర్యాటకుల రవాణా కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వన విహారి బస్సు ను మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ తో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, పులి గుండాల ప్రాజెక్టు చరిత్ర, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాల క్రితం పులి గుండాల చుట్టు పక్కల గ్రామాలకు నీటి కరువు ఉండేదని, పులిగుండాల ప్రాజెక్టు నుండి ఇక్కడ ప్రజలు స్వయంగా కాలువ త్రవ్వకొని చెరువులు నింపుకొని పంటలు పండించుకునే వారని పులిగుండాల ప్రాజెక్టునే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు జీవనాధారం అని తెలిపారు.

ప్రకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని అడవిని నరకటం అంటే దేశ ద్రోహం చేసిన దాని కంటే ఎక్కువ అని అడవి నరకొద్దు అన్నందుకే గతంలో రెండు సార్లు నేను ఓడిపోయానని, ఓడిపోయిన ఫర్వాలేదు కానీ అడవిని నరకొద్దని, నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు. టూరిజం ఉంటేనే దేశాలు అభివృద్ధి చెందుతాయని, పులి గుండాల ప్రాజెక్టు కు పక్క రాష్ట్రాల నుండి ప్రజలు వచ్చేలా చూసి ఏకో టూరిజంగా అభివృద్ధి చెందేలా చూసుకోవాలని తెలిపారు. పులి గుండాల ప్రాజెక్టు ను సెంటర్ పాయింట్ చేసి అభివృద్ధి చేస్తే పల్లెలబాయి గుట్ట వరకు టూరిజం కోసం వచ్చిన ప్రజలు నేరుగా భద్రాచలం వెళ్ళి రాములోరిని దర్శించుకోవచ్చని అన్నారు.

పకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని ఫారెస్ట్ ను నరికారని తెలిస్తే ఆ భాద్యత ఫారెస్ట్ అధికారులదే అని మంత్రి హెచ్చరించారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని మన సంప్రదాయంలో ఎప్పటి నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ డి. భీమా నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నర్సింగ్ విద్యార్థులకు మెమోలు,బ్యుటీషియన్ కోర్స్ సర్టిఫికెట్స్ పంపిణీ

◆ **వర్ధన్నపేట శాసన సభ్యుడు నాగరాజు, మహిళాభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు శోభారాణి**

**మడికొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హన్మకొండ జిల్లాలోని మడికొండ గ్రామంలో దుర్గాభాయి మహిళ, శిశు అభివృద్ధి కేంద్రంలో నర్సింగ్ శిక్షణ పొందిన విద్యార్థుల క్యాపింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. శిక్షణలో విజయవంతంగా ఉత్తీర్ణులైన వారికి గుర్తింపు పత్రాలు అందజేసారు.

ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యుడు నాగరాజు, రాష్ట్ర మహిళాభివృద్ధి సహకార సంస్థ అధ్యక్షురాలు బండ్రు శోభారాణి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించగా, జిల్లా స్థాయిలో ఉత్తీర్ణులైన వారికి అభినందనలు తెలియజేశారు.






ఈ సందర్భంగా శాసన సభ్యుడు మాట్లాడుతూ, రోగులకు చిరునవ్వుతో సేవ చేయడం ద్వారా మానవత్వం నిలబెట్టాలని సూచించారు. సమాజంలో గుర్తింపు పొందాలంటే నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల మెరుగుదల కోసం అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించామని వివరించారు. పాఠశాలలకు పోషకాహారం, క్రీడా సామగ్రి, పడకల బెంచీలు అందించామని తెలిపారు.

శిక్షణ పూర్తిచేసిన ప్రతి విద్యార్థి, "ధన్యవాదాలు రేవంతన్న" అనే వాక్యంతో తమ ధృవీకరణ పత్రంతో కూడిన చిత్రంను కుటుంబ సభ్యులతో పంచుకోవాలని సూచించారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి అధికారి జయశ్రీ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఝాన్సీ, జిల్లా వైద్య అధికారి అప్పయ్య, సంస్థ వ్యవస్థాపకులు చంద్రకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, శిక్షణార్థినులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా డాక్టర్ పులిపాటి జన్మదిన వేడుకలు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలుగు రాష్ట్రాలలో వినూత్న ఆలోచనలు, ప్రజల పట్ల మమకారం, నిస్వార్థమైన సేవలతో పేరుపొందిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఈసారి అత్యంత ఘనంగా, హృద్యంగా నిర్వహించ బడ్డాయి.

ప్రజా హితాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక సామాజిక కార్యక్రమాలకు నేతృత్వం వహిస్తూ, నిరంతర ప్రజాసేవలో తలమునకలుగా ఉన్న డాక్టర్ పులిపాటి ప్రసాద్, రాజకీయ వర్గాల్లోనూ, సామాజిక కార్యకర్తల్లోనూ అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్నారు. మొన్నటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కాలం నుంచి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రభుత్వాల్లో మార్పులు వచ్చినా, ఆయన్ను ఆదరించే తత్వం మారలేదు. అందరి మిత్రుడిగా, అజాతశత్రువుగా, మానవతావాదిగా ఆయన గుర్తింపు పొందారు. ఈ జన్మదిన మహోత్సవానికి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఆయనతోపాటు ప్రముఖులు కొండబాల కోటేశ్వరరావు, చిన్నికృష్ణారావు, పసుమర్తి చంద్రరావు, నిరంజన్ రెడ్డి, కాటం రమేష్, శ్రీనివాసరావు, దీపక్ చౌదరి, ఎం.ఇ. రావు, దోకుపర్తి సుబ్బారావు, అడ్వకేట్ శ్రీనివాస రావు, ఖదీర్, పద్మజా రెడ్డి, మండడపు శ్రీనివాస రావు, ఖాసీం షేక్, కొత్త వెంకటేశ్వర రావు, కౌన్సిలర్ రామ్మోహన్, వజినేపల్లి శ్రీనివాస రావు, తట్టి నెహ్రూ గౌడ్, మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, పాల్వంచ రామారావు తదితరులు ఈ వేడుకకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. అతిథులంతా డాక్టర్ పులిపాటి సేవలను కొనియాడుతూ, ఆయన ఆరోగ్యం, ఆయుష్షు మరింత వృద్ధించాలంటూ కోరుకున్నారు. వేడుక అనంతరం ఆయన అభిమానులతో కలసి కేక్ కట్ చేశారు, శుభాకాంక్షల వర్షం కురిసింది.







# రాష్ట్ర అవతరణ వేడుకలు అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు.....

◆ **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

జూన్ 2న జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. వాతావరణ పరిస్థితులను బట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు వేదికను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయంగా ఉండాలని తెలిపారు. వేడుకలకు సౌండ్ సిస్టం ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, విఐపి, ప్రజలకు, విద్యార్థులకు గ్యాలరీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆహ్వానం అందాలని అన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి మినట్ టు మినట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరణ, జాతీయ పతాకా విష్కరణ, తెలంగాణ గీతం ఆలాపన, ముఖ్య అతిథి సందేశం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన, పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ సందర్శన పక్కాగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు.

అవతరణ వేడుకలకు వచ్చే ప్రజలకు, పిల్లలకు ఎండ తగలకుండా పూర్తి స్థాయిలో టెంట్ వేయాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని అన్ని గ్యాలరీలలో వేడిని తట్టుకునేలా కూలర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులు ఉంటే అందుకు తగ్గ ముందస్తు చర్యలు తీసుకోవాలని వివరించారు. వి.ఐ.పి లకు ప్రత్యేకంగా రిఫ్రెష్మెంట్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, వేడుకలకు వచ్చే ప్రజలకు కూడా రిఫ్రెష్మెంట్ ఏర్పాటు చేయాలని, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, ప్రెస్ గ్యాలరీ, త్రాగునీరు, పండ్లు ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు.

జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో పద్మశ్రీ, పోలీస్ అడ్మిన్ ఆర్ఐ కామరాజు, అర్బన్ తహసిల్దార్ సైదులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

◆ **తుది దశకు చేరిన యాసంగి ప్రక్రియ**

◆ **ఇప్పటి వరకు 1,16,290.240 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలో 2024 25 యాసంగి సీజన్ కు సంబంధించి గత సంవత్సర యాసంగి కంటే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరకు సేకరించినట్లు కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 157 కొనుగోలు కేంద్రాల ద్వారా 1,16,290.240 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయడం జరిగింది. గత సంవత్సరం రబీ 202324 ఈ తేదీకి కొనుగోలు చేసిన దాన్యం 75,960 మెట్రిక్ టన్నులు మాత్రమే అనగా గత సంవత్సరంతో పోల్చితే 40,330.240 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ యాసంగి 2024 25 లో ఈరోజు వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 157 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రికార్డు స్థాయిలో 1,16,290.240 మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 24,814 మంది రైతుల రైతు బ్యాంక్ అకౌంట్ కి 252 కోట్ల 37 లక్షలు జమ చేయడం జరిగినది. అలాగే సేకరించిన 1,16,290.240 మెట్రిక్ టన్నుల ధాన్యమును జిల్లాలో కేటాయించబడిన 53 రైస్ మిల్లులకు తగినన్ని లారీలను సమకూర్చి ఎప్పటికప్పుడు తరలించడం జరిగింది మరియు 157 కొనుగోలు కేద్రంములకు ఇప్పటివరకు 33 లక్షల గోనె సంచులు సరఫరా చేయడం జరిగిందని,

కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడకుండా అన్ని సదుపాయాలు సమకూర్చడంతో పాటు అకాల వర్షాల దృష్ట్యా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగింది మరియు ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, హైదరాబాద్ వారు ఇచ్చిన వాతావరణ సూచనలు కొనుగోలు కేంద్రముల వారీగా తెలియజేస్తూ దాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకొని దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాలకు రైతులు అధైర్య పడవద్దని, రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక









# ముంబయి ముందుకు

ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన ముంబై ఇండియన్స్ జట్టు ఐపీఎల్ క్వాలిఫయర్-2కు అర్హత సాధించింది. శుక్రవారం జరిగిన ఎలిమినేటర్ పోరులో ముంబై 20 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై విజయం సాధించింది. మొదట ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రోహిత్ శర్మ (50 బంతుల్లో 81; 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) దుమ్మురేపగా... జానీ బెయిర్‌స్టో (22 బంతుల్లో 47; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), సూర్యకుమార్ యాదవ్ (20 బంతుల్లో 33; 1 ఫోర్, 3 సిక్స్‌లు) ధాటిగా ఆడారు.
గుజరాత్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ, సాయి కిషోర్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 208 పరుగులు చేసింది. సాయి సుదర్శన్ (49 బంతుల్లో 80; 10 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా... వాషింగ్టన్ సుందర్ (24 బంతుల్లో 48; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ముంబై బౌలర్లలో బౌల్ట్ 2... బుమ్రా, గ్లీసన్, సాంట్నర్, అశ్వని కుమార్ తలా ఒక వికెట్ తీశారు. ఆదివారం జరగనున్న క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తలపడనుంది.

**దంచుడే దంచుడు...**

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ముంబై జట్టుకు ఓపెనర్లు రోహిత్, బెయిర్‌స్టో మెరుపు ఆరంభాన్నిచ్చారు. రికెల్టన్ అందుబాటులో లేకపోవడంతో... ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన బెయిర్‌స్టో తన విలువ చాటుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ వేసిన రెండో ఓవర్‌లో ఫోర్‌తో దూకుడు పెంచిన బెయిర్‌స్టో... ప్రసిధ్ కృష్ణ వేసిన నాలుగో ఓవర్‌లో పరుగుల పండగ చేసుకున్నాడు. వరసగా 6, 4, 6, 6, 4... 26 పరుగులు పిండుకున్నాడు.
సిరాజ్ ఓవర్‌లో రెండు ఫోర్లతో టచ్‌లోకి వచ్చిన రోహిత్ సాయి కిషోర్ బౌలింగ్‌లో 6, 4, 4తో గేర్ మార్చాడు. 3 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రోహిత్ ఇచ్చిన క్యాచ్‌ను కోట్జీ వదిలేయగా... 12 పరుగుల వద్ద మెండిస్ మరో సులువైన క్యాచ్‌ను నేలపాలు చేశాడు. దీన్ని పూర్తిగా వినియోగించుకున్న రోహిత్ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. దీంతో పవర్ ప్లే ముగిసేసరికి ముంబై జట్టు 79/0తో నిలిచింది. స్పిన్నర్ల రాకతో స్కోరు వేగం మందగించగా... బెయిర్‌స్టోను అవుట్ చేసి సాయి కిషోర్ గుజరాత్‌కు బ్రేక్ ఇచ్చాడు.
రషీద్ ఓవర్‌లో 4, 6 ద్వారా ఐపీఎల్‌లో 7 వేల పరుగులతో పాటు 300 సిక్స్‌లు పూర్తి చేసుకున్న రోహిత్... 28 బంతుల్లో హాఫ్‌సెంచరీ మార్క్ అందుకున్నాడు. క్రీజులో ఉన్నంతసేపు భారీ షాట్లతో విరుచుకుపడిన సూర్యకుమార్‌ను సాయి కిషోర్ పెవిలియన్ పంపగా... ఈ సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన హైదరాబాద్ ఆటగాడు తిలక్ వర్మ (11 బంతుల్లో 25; 3 సిక్స్‌లు) కొన్ని చక్కటి షాట్లు ఆడాడు. స్లో బంతితో రోహిత్‌ను ప్రసిధ్ కృష్ణ బుట్టలో వేసుకోగా... చివరి ఓవర్‌లో మూడు సిక్స్‌లు కొట్టిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా (9 బంతుల్లో 22 నాటౌట్; 3 సిక్స్‌లు) జట్టుకు భారీ స్కోరు అందించాడు.

**సుదర్శన్ పోరాడినా...**

భారీ లక్ష్యఛేదనలో గుజరాత్‌కు శుభారంభం లభించలేదు. కెప్టెన్ గిల్ (1) ఇన్నింగ్స్ నాలుగో బంతికే వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో మరో ఓపెనర్ సుదర్శన్ బాధ్యతగా ముందుకు సాగాడు. ఐపీఎల్‌లో తొలి మ్యాచ్ ఆడిన కుశాల్ మెండిస్ (10 బంతుల్లో 20; 1 ఫోర్, 2 సిక్స్‌లు) కాస్త సహకరించగా... సుదర్శన్ క్లాస్ కవర్ డ్రైవ్‌లతో ఆకట్టుకున్నాడు. భారీ లక్ష్యం కళ్లముందు ఉన్నా... ఏమాత్రం వెరవని టైటాన్స్ పవర్‌ప్లే ముగిసేసరికి 66/1తో నిలిచింది.
గ్లీసన్, హార్దిక్, బుమ్రా, సాంట్నర్ ఓవర్లలో రెండేసి ఫోర్లు కొట్టిన పసుదర్శన్ 28 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. మెండిస్ వెనుదిరిగాక క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్ కూడా ఆకట్టుకున్నాడు. ప్రమాదక బుమ్రా బంతులను కాచుకున్న ఈ జంట... మిగిలిన ఓవర్లలో ధాటిగా పరుగులు రాబట్టింది. దీంతో 13 ఓవర్లు ముగిసేసరికి టైటాన్స్ 148/2తో నిలిచింది.
విజయానికి 42 బంతుల్లో 81 పరుగులు కావాల్సిన దశలో... బుమ్రా అద్భుత యార్కర్‌తో సుందర్‌ను క్లీన్ బౌల్డ్ చేయడంతో పరిస్థితి మారిపోయింది. సుదర్శన్‌ను గ్లీసన్‌ను అవుట్ చేయగా... రూథర్‌ఫోర్డ్ (24; 4 ఫోర్లు) ఎక్కువసేపు నిలవలేకపోయాడు. చివర్లో రాహుల్ తెవాటియా (16; 1 ఫోర్, 1 సిక్స్), షారుక్ ఖాన్ (13; 1 సిక్స్) మెరుపులు జట్టును గెలిపించలేకపోయాయి.







# పూరి సినిమాలో నేను లేను



రక్త చరిత్ర, లెజెండ్, లయన్ లాంటి సినిమాల ద్వారా టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలైన రాధికా ఆప్టేకు బాలీవుడ్ లో బోల్డ్ గర్ల్ గా చాలా పేరుంది. విభిన్నమైన చిత్రాలతో పాటు కంటెంట్ డిమాండ్ చేస్తే అవుట్ అఫ్ ది బాక్స్ షో చేయడానికి వెనుకాడని ఈ భామ కొన్నాళ్లుగా కనిపించడం తగ్గించేసింది. అంతర్జాతీయంగా ప్రశంసలు దక్కించుకున్న సిస్టర్ మిడ్ నైట్ ఈ రోజు ఇండియాలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మీడియా ముందుకొచ్చి ప్రమోషన్లు చేసుకుంటోంది. ఈ మూవీలో వివాదాస్పద అంశాలు ఉన్నాయని వినిపిస్తున్న నేపథ్యంలో నార్త్ ఆడియన్స్ దీని మీద బాగానే ఆసక్తి చూపిస్తున్నారు. ఇదిలా ఉండగా విజయ్ సేతుపతి దర్శకుడు పూరి జగన్నాథ్ కలయికలో రూపొందబోయే బెగ్గర్ (ప్రచారంలో ఉన్న టైటిల్) లో రాధికా ఆప్టే ఉందనే వార్త రెండు నెలల నుంచే చక్కర్లు కొడుతోంది. అయితే టీమ్ దాన్ని సమర్ధిస్తూ ఖండిస్తూ ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో రాధికా ఆప్టేకు దీనికి సంబంధించిన ప్రశ్న ఎదురు కాగా ఆమె నవ్వేసింది. నేను ఈ వార్త విన్నానని, కానీ పూరి విజయ్ సినిమాలో నేను లేనని కుండబద్దలు కొట్టేసింది. నాకసలు ఈ సంగతే తెలియదని, పత్రికలు సైట్స్ లో చూసి ఆశ్చర్యపోయానని చెప్పింది. సో రాధికా ఆప్టే అఫీషియల్ గా లేనట్టేననే కన్ఫర్మేషన్ వచ్చేసింది. మరి ఈ గాసిప్ ఎలా పుట్టిందో ఏమో కానీ తన స్థానంలో పూరి ఎవరిని తీసుకుబోతున్నారో చూడాలి. ఇప్పటిదాకా ఖరారైన క్యాస్టింగ్ లో టబు, దునియా విజయ్ ఉన్నారు. నివేదా థామస్ పేరు వినిపిస్తోంది కానీ అధికారికంగా ఇంకా ముద్ర పడలేదు. పెద్ద ఆర్టిస్టులను డిమాండ్ చేసే సబ్జెక్టు కావడంతో పూరికి ఈ ఎంపికలోనే ఎక్కువ సమయం గడిచిపోతోందట.

# ఖలేజా కత్తిరింపులు..



అసలు విడుదల టైంలో ఫ్లాప్ గా నిలిచి ఇప్పుడు రీ రిలీజ్ సందర్భంగా రికార్డులు బద్దలు కొడుతున్న ఖలేజా గురువారం సాయంత్రం నుంచే ప్రీమియర్లు మొదలుపెట్టింది. హైదరాబాద్, వైజాగ్, విజయవాడ లాంటి నగరాల్లో అభిమానుల సందడి మాములుగా లేదు. ముఖ్యంగా ఆర్టిసి క్రాస్ రోడ్స్ దగ్గర సందోహం చూసేందుకు రెండు కళ్ళు చాలవనేంత సందడి వాతావరణం నెలకొంది. ఇంత హంగామా మధ్య థియేటర్లలో అడుగు పెట్టిన ఫ్యాన్స్ కి షాక్ తగిలింది. సెకండాఫ్ లో వచ్చే సండే మండే పాట, మహేష్ బాబు కామెడీ టైమింగ్ ఉన్న సన్నివేశాలు కొన్ని కోతకు గురవ్వడంతో ఆందోళన చెంది కొన్ని చోట్ల షోలు ఆపేశారు. సాంకేతిక సమస్యా లేక ఎడిటింగ్ లో పోయాయో చెప్పలేదు కానీ నిజానికి ఇక్కడ థియేటర్ యాజమాన్యాల తప్పేమీ లేదు. శాటిలైట్ నుంచి వచ్చిన ప్రింట్ ని యథాతథంగా ప్రదర్శించారు తప్పించి వాళ్ళుగా కోరుకున్నా ఎలాంటి కట్స్ చేయలేరు. ఈ లాజిక్ మిస్సైన కొందరు అభిమానులు పలు చోట్ల గొడవలు చేయడం సోషల్ మీడియాలో కనిపించింది. ఇంత తీవ్ర నిరసన ఊహించని ఖలేజా టీమ్ రాత్రికి రాత్రి రిపేర్లు చేసి తొలగించిన కంటెంట్ ఇవాళ్టి నుంచి స్క్రీన్ అయ్యేలా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీంతో అందరూ హమ్మయ్యా అనుకుంటున్నారు. ఎందుకంటే ఈ రోజు షోలు చాలా కీలకం కాబోతున్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్ లోనే సుమారు ఆరు మూడు దాకా వసూళ్లు చేసిందని చెబుతున్న ఖలేజా ఫైనల్ రన్ లోపు టాలీవుడ్ రీ రిలీజ్ రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. కొత్త సినిమా భైరవం దీని దెబ్బకే వెనుకబడిపోవడం ఊహించని పరిణామం.





# నియోజకవర్గంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తాను

- **విద్య విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు**
- **కళాశాలలో విద్యార్థులు కనీస సౌకర్యాలపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయి పరిశీలన**
- **వచ్చే ఏడాది విద్యార్థులకు శాశ్వత డిగ్రీ కళాశాల భవనం అందుబాటులోకి**
- **డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి**
- **ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ తరగతులు ప్రారంభించుకోబోతున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తెలియజేశారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలికంగా డిగ్రీ కళాశాల తరగతుల నిర్వహణ నేపథ్యంలో కళాశాలలో విద్యార్థులకు కనీస వసతుల ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కళాశాలో ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన ఎమ్మెల్యే కళాశాల ప్రిన్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు.
అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని అన్నారు. మార్చి నెలలో 8 కొట్ల 4 లక్షల 59 వేల రూపాయలతో నూతన డిగ్రీ కళాశాల మంజూరు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. డిగ్రీ కళాశాలకు అవసరమైన 18 మంది అధ్యాపకులు, 8 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ఏర్పాటుకు మంజూరు రావడం జరిగిందన్నారు. బిఏ,బి.కం. కంప్యూటర్, బిఎస్సి కంప్యూటర్స్, ఎంపీసీ బిజెడ్సి లైఫ్ సైన్సెస్,కంప్యూటర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. మొత్తం 240 సీట్ల అడ్మిషన్ల కొరకు విద్యార్థులు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందుతారని తెలిపారు. నూతన డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు.
ఉపాధ్యాయులు అకింత అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని, ప్రభుత్వ విద్యాలయాలు దయనీయ స్థితికి చేరకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వెంటనే టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్స్, ఫర్నిచర్, డిజిటల్ బోర్డు, త్రాగునీరు సౌకర్యాలతో పాటు పరిసరాలను శుభ్రం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.
వచ్చే ఏడాది కల్లా శాశ్వత డిగ్రీ కళాశాల భవనం విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. అందుకు సంబంధించి త్వరలోనే టెండర్స్ పిలవడం జరుగుతుందన్నారు. విద్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హెచ్చరించారు. కమిట్మెంట్ తో పని చేసే వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రభుత్వ విద్యాలయాల్లో హాజరు శాతం పెరుగుతుందన్నారు.
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాల నుండి డిగ్రీ కళాశాల వరకు ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులంతా కలిసి డ్రైవ్ చేపట్టి మౌలిక వసతులతో పాటు మంచి ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. నియోజకవర్గంలోని విద్యాలయాల్లో మౌలిక వసతుల ఏర్పటు కోసం 10 కోట్ల వరకు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, డిఈ,ఆర్డిఓ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in